SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ** విజయవాడ సోమవారం 19-7-1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 109 6 పుటలు 15 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

సాధన అమృతం
అదర్శమైన & సువాసనగల
ఆయుర్వేదిక్
హెర్ ఆయిల్
సాధన ఔషధాలయ - ధారా
17/ఎ, (బాక్స్), సికింద్రాబాద్-1.

303806

బంగ్లాదేశ్ పట్లకలకత్తాలోని పాక్ దౌత్య బృందంచే విధేయతప్రకటన

స్విస్ ప్రతినిధి సమక్షంలో జరిగిన సమావేశంలో 63 మంది ప్రకటన

'మనం కూడా మన బంగ్లాదేశ్ ఒకటి మొదలు పెట్టామా ఏమిటి? వాళ్లెంతా శాలిదే?'

భారత్-పాక్-స్విస్ ప్రతినిధులతో శ్రీ హుస్సేన్ ఆలీ విడిగా చర్చలు

కలకత్తా, జూలై 18:

కలకత్తాలోని పాకిస్తాన్ మాజీ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంలోని 65 మంది ఉద్యోగులలోను 63 మంది బంగ్లాదేశ్ ప్రభుత్వంపట్ల తమ విధేయతను ప్రకటించారు.

భారత్‌లోని స్విట్జర్లాండ్ రాయబార కార్యాలయ ప్రతినిధుల ఆధ్వర్యాన నేడిక్కడ ఒక సమావేశం జరిగింది. బంగ్లాదేశ్ ప్రభుత్వంపట్ల విధేయత కలిగి వుండాలన్న తమ నిర్ణయంలో మార్పులేదని శత ఉద్యోగులు పునరుద్ఘాటించారు.

తూర్పుబెంగాల్‌తో పోరాటం ప్రారంభమైన తర్వాత స్వాతంత్ర్య యోధుల నాయకత్వాన నూజీవ్ నగర్‌లో బంగ్లాదేశ్ ప్రభుత్వంఏర్పాటు చేయబడింది.

కలకత్తాలోని పాక్ డిప్యూటీ హైకమిషనర్ శ్రీ హుస్సేన్ ఆలీ, మరి 63 మంది ఉద్యోగులు బంగ్లాదేశ్ ప్రభుత్వం పట్ల తమ విధేయతను ప్రకటించారు.

స్విస్ మధ్యవర్తిత్వం ద్వారా ఢాకా, కలకత్తాలోని భారత, పాక్ దౌత్య సిబ్బందినిబదిలీ చేయడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రయత్నంలో భాగంగా కలకత్తాలో నేటి సమావేశం ఏర్పాటయింది. నాలుగుగంటలపాటు జరిగిన ఈ సమావేశానికి దౌత్య కార్యాలయంలో పత్రికా వ్యవహారాల అధికారి శ్రీ మాక్‌సాద్ ఆలీ, మరొక ఉద్యోగి హాజరు కాలేకపోయారు. వీరిలో ఒకరికి మతాచి వ్యాధి సోకింది మరొకరు సెంపుపై లగర్జలా వెళ్లారు.

కలకత్తాలోనిసహాయ పాక్ డిప్యూటీహైకమిషనర్ శ్రీ ఎస్. హుస్సేన్ ఆలీ కూడా ఈ సమావేశానికి హాజరు కాలేదు. కాని ఈయన పరోక్షంగా భారత విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ అశోక్‌రాయ్, కలకత్తాలో పాక్‌చే నియమించబడిన డిప్యూటీహైకమిషనర్ మహిద నవాజ్‌ఖాన్ మర్వత్, స్విస్ ప్రతినిధి కలిసి సమావేశమయ్యారు.

75 వేల మంది శరణార్థులు స్వదేశానికి వచ్చారట

తూర్పు బెంగాలునుంచి భారతదేశానికి వెళ్లినవారిలో 75 వేల మంది శరణార్థులు తిరిగి తూర్పుబెంగాల్ వచ్చారని పాకిస్తాన్ రేడియో తెలిపింది. గుర్తించబడిన, గుర్తించబడని మార్గాల ద్వారా వీరు చేరారట. వీరిలో 35 వేల మంది హైనారిటీ వర్గాలవారని పేర్కొన్నారు.

సిల్హెట్‌జిల్లాలోని సునామగంజ్ సబ్‌డివిజన్‌లోనికి దాదాపు 30 వేలమంది శరణార్థులు తిరిగివచ్చారు.

పశ్చిమబెంగాల్ గవర్నర్ పదవి

తనకేమీ తెలియదని డియాస్ ప్రకటన

కలకత్తా, జూలై 18: తమను పశ్చిమ బెంగాలు గవర్నరుగా నియమించినట్లు ఇంతవరకు వర్తమానం అందలేదని త్రిపుర లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ. ఎల్. డియాస్ నిన్న అన్నారు.

ఉత్తర ప్రాంతీయ మండలి సమావేశానికి ఢిల్లీకి వెడుతూ శ్రీ డి. ఎస్. నిన్న డంగం విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగినప్పుడు విలేకరులు ఆయనను ఈ విషయమై ప్రశ్నించారు.

పత్రికలలో వచ్చిన వార్తలు తప్ప తమ నియామకం విషయమై ఎటువంటి వర్తమానం రాలేదని ఆయన వివరించారు.

మరుపిల్లి చిట్టి మృతి

విజయవాడ, జూలై 18: శాసన సభ్యులు శ్రీ మరుపిల్లిచిట్టి (అప్పుస్వామి) నేడు కాలధర్మం చెందారు.

శ్రీ చిట్టి అస్వస్థతగా వుండడంతో నేటి ఉదయం ఆయనను గుంటూరు ఆసుపత్రికి తీసుకుని వెళ్ళారు. ఆయన అక్కడే కన్నుమూసినట్లు చెప్పబడుతోంది.

శ్రీ చిట్టి భౌతికకాయాన్ని నేటిసాయంకాల విజయవాడ తీసుకుని వచ్చారు. శ్రీ చిట్టి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా శాసన సభకు ఎన్నికయ్యారు. ఆయన వయసు 74 సంవత్సరాలు. శ్రీ చిట్టి భౌతిక కాయానికి రేపు ఇక్కడ అంత్యక్రియలు జరుగుతాయి.

కేరళ పి. ఎస్. పి. కార్యవర్గంపై చర్య

పార్టీ కేంద్ర నాయకత్వం తీసుకోదని వార్త

న్యూఢిల్లీ, జూలై 18: కేంద్రపార్టీ ఆదేశాన్ని ధిక్కరించి పి. ఎస్. పి. నాయకత్వాన గల కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వానికి పార్టీ మద్దతునిచ్చి, భాగస్వామ్యాన్ని కొనసాగిస్తూ తీర్మానించిన కేరళ రాష్ట్ర పి. ఎస్. పి. కార్యవర్గంపై ప్రజాసోషలిస్టు పార్టీ కేంద్ర నాయకత్వం చర్య తీసుకోలేదు.

ప్రభుత్వానికి మద్దతును, ప్రభుత్వంలో భాగస్వామ్యాన్ని కొనసాగించే విషయమై కేంద్రనాయకత్వాన్ని మరోమారు సంప్రతించాలని కేరళ కార్యవర్గం తీర్మానించినందువల్ల ఆ కార్యవర్గంపై ఏ రకం చర్య తీసుకునేదీ వెంటనే నిర్ణయం కాలేదు.

ఆగస్టు మొదటి వారంలో బులంద్‌షహర్ (యు. పి.)లో పార్టీ జాతీయ కార్యవర్గం సమావేశం జరిగిన తరువాతనే కేరళ పార్టీ కార్యవర్గంపై చర్యతీసుకోగలరని ఇక్కడ తెలియ వచ్చింది.

తూర్పుబెంగాల్‌కు 280 లక్షల డాలర్ల సహాయం అవసరం

ఉథాంట్‌కు సమితి అధికారుల గానచన

న్యూయార్క్, జూలై 18: తూర్పు బెంగాల్‌లో సహాయ కార్యక్రమాలకు 280 లక్షల డాలర్లు అవసరమని సమితి అధికారులు, సమితి ప్రధాని కార్యదర్శి ఉథాంట్‌తో చెప్పినట్లు నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

తమకు 250వేల టన్నుల ఆహార ధాన్యాలు, లక్ష టన్నుల వంట నూనెలు, నాలుగు కోట్ల డాలర్ల డబ్బు, ఇంకా అనేక రవాణా వాహనాలు, నౌకలు, పడవలు అవసరమని పాక్ ప్రభుత్వం, సమితి ప్రతినిధికి తెలియజేసింది.

తూర్పు బెంగాల్‌కు జూన్‌నుంచి ఆగస్టు నెలాఖరవరకు 450 వేల టన్నుల ఆహార ధాన్యాలు సరఫరా కావలసి వున్నదని సమితి నివేదికలో పేర్కొన్నారు.

బంగాళీ శరణార్థుల సంఖ్య 'కోటి' దాకా పెరిగే సూచన

మద్రాసు, జూలై 18: బంగ్లాదేశ్ నుంచి వచ్చి చేరుతున్న శరణార్థుల సంఖ్య యింత సరకు అంచనాలు వేసుకున్న 80 లక్షల సంఖ్య దాటవచ్చునని అది సమీపాన ఒకకోటి దాకా వుండగల సూచనలు కనబడుతున్నాయి అని కేంద్ర కార్మిక పునరావాస శాఖామంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ నిన్న నిక్కడచెప్పారు.

ఐర్లండు పార్లమెంటు సభ్యులు, శ్రీ. విలియమ్ లమ్మానె, సర్ ఆంథొని ఫాల్లెన్ ఎస్కుండెలో ప్రధానమంత్రి శ్రీమతి గాంధి

మంత్రివర్గంలో కొనసాగే సమస్యపై కేరళ పి. ఎస్. పి.లో చీలిక

కొచ్చిన్, జూలై 18

కేరళ ప్రజాసోషలిస్టు పార్టీ నేడు రెండుగా చీలిపోయింది.

554 మంది సభ్యులు కలిగిన రాష్ట్ర సభ నేడు చ్యుట ఉద్రిక్త పరిస్థితులలో ప్రారంభమైంది. పాయింట్ ఆఫ్ ఆర్డర్లు, అధ్యక్షుని రూలింగ్‌లతో గందరగోళం ఏర్పడింది. అచ్యుతమీనన్ మంత్రివర్గంలో పార్టీ కొనసాగాలంటూ రాష్ట్ర పార్టీకార్యదర్శి సమర్పించిన నివేదికను చర్చించే అర్హత ఈ సభకు ఉన్నదా లేదా అన్న అంశం మీద వాదోపవాదాలు జరిగాయి.

చివరకు అధ్యక్షుడు శ్రీ గోపాలపిల్లై, కార్యదర్శి నివేదిక సక్రమంగా ఉందని, దానిని చర్చించే హక్కు ఈ సభకు ఉందని రూలింగ్ ఇవ్వడంతో సభలోని 50 మంది సభ్యులు మాజీమంత్రి శ్రీ ఎస్. కె. శేషన్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీపి.వి. విశ్వంభరన్ నాయకత్వాన సభ నుంచి నిష్క్రమించి పోటీ సభ జరిపి పార్టీ జాతీయ కార్యవర్గం పట్ల భక్తివిశ్వాసాలను ప్రకటిస్తూ జాతీయ కార్యవర్గం ఆదేశాలను పాటించాలని తీర్మానించారు.

రాష్ట్ర సంఘంలోని 554మంది సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసినట్టు శ్రీ విశ్వంభరన్ ఎత్తిచూపారికి చెప్పారు.

కార్యదర్శి నివేదికను చర్చించే అధికారం రాష్ట్ర సభకు లేదని రాష్ట్ర సంఘం సభ్యుడు శ్రీ కృష్ణన్‌కుట్టి అభ్యంతరం తెలిపారు. ఐక్య సంఘటన ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ, ఆ ప్రభుత్వంతో పి. ఎస్. పి. కొనసాగడానికి ఉద్దేశించిన కార్యదర్శి నివేదిక జాతీయ కార్యవర్గం ఆదేశానికి విరుద్ధంగా ఉన్నదని ఆయన వాదించారు. (ఐక్య సంఘటనలో నుంచి ఉపసంహరించుకోవలసిందిగా రాష్ట్ర పార్టీకి జాతీయ కార్యవర్గం ఆదేశించింది) అందుచేత కార్యదర్శి నివేదికనుచర్చించే వీలులేదని ఆయన అన్నారు.

ఈ దశలో శ్రీ శేషన్ శ్రీ కుట్టిని బుజ్జగించి, జాతీయ నాయకత్వాన్ని త్రోసిరాజనడానికి నివేదిక ఉద్దేశించబడేవరకు అంతకు ముందు విజ్ఞప్తి చేయాలని కూడా కార్యవర్గం నిశ్చయించింది. కేంద్ర పార్టీ ఇచ్చిన ఆదేశానికి గడువు మంగళవారంతో అంతం అవుతుంది.

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గ సభ్యుడు, రాష్ట్ర కార్యవర్గం ఎక్స్ ఆఫీషియో సభ్యుడు శ్రీ పి. విశ్వంభరన్ కూడా నేటి సమావేశములో పాల్గొన్నారు. ముగ్గురు కార్యవర్గం సభ్యులు— ఎర్నాకులం జిల్లా ఎరిచే మరికొంత మంది కూడా ఆయనను అనుసరించారు

554 మంది సభ్యులు గల రాష్ట్ర మండలిలో 150 మంది సైగా వాకౌట్‌లో పాల్గొన్నారని శ్రీ విశ్వంభరన్ చెప్పారు

తీర్మానం నిర్ణయం

కొచ్చిన్ జూలై 18 కేరళలో మితవాద కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో మంత్రివర్గానికి ఎవ్వరు సహకరించాలి మంత్రివర్గంలో కూడా ఉండాలి రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం నేటి సమావేశములో తీర్మానించింది

సైద్ధాంతిక అనుకూలంగా 12 ఓట్ల వ్యతిరేకంగా ఆరు ఓటు ఎక్కువ తేడాతో సమావేశం లక్షలు రాష్ట్ర మండలికి కార్యవర్గం సిఫారసును నివేదిస్తుంది. రాష్ట్ర మండలిలో 555 గురు సభ్యులు ఉన్నారు. కార్యవర్గములో 21 మంది ఉన్నారు.

కార్యవర్గానికి పార్టీ కార్యదర్శి ఒక చివరిక సమర్పిస్తూ పి. ఎస్. పి. ప్రస్తుత పరిస్థితులలో అచ్యుతమేనన్ మంత్రివర్గానికి మద్దతును కొనసాగించాలని, మంత్రివర్గములో ఉండాలని పేర్కొన్నారు.

యునైటెడ్ ఫ్రంట్ నుంచి ఉపసంహరించుకోవాలని కోరుతూ పంపిన ఆదేశాన్ని పునః పరిశీలించవలసినదిగా పార్టీ కేంద్ర నాయకులకు మరల విజ్ఞప్తి చేయాలని కూడా కార్యవర్గం నిశ్చయించింది. కేంద్ర పార్టీ ఇచ్చిన ఆదేశానికి గడువు మంగళవారంతో అంతం అవుతుంది.

కంప్యూటర్ల ద్వారా ఎస్. ఎస్. సి. మార్కుల జాబితా తయారీ

ఆగస్టు మొదటి వారంలో ఫలితాల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18: రాష్ట్రంలో గత నెలలో జరిగిన ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన సమాధాన పత్రాలను అక్కడికక్కడే మదింపుచేసే పని పూర్తి అయింది. కంప్యూటర్లచేత మార్కుల జాబితాలను తయారు చేసే కార్యక్రమం ప్రారంభమయింది.

మార్కులను తారుమారు చేసే అవకాశాలు లేకుండా చేయడానికి, అచ్చతనుంచిన ఫలితాలను త్వరితగతిని ప్రకటించడానికి మొదటి సారిగా మార్కుల లెక్కింపు కోసం కంప్యూటర్లను ప్రవేశపెట్టారు. ఎస్. ఎస్. సి. పరీక్షలకు హాజరయిన అర్హత 70వేల మంది అభ్యర్థుల ఫలితాలను ఆగస్టు మొదటివారంలో ప్రకటించవచ్చునని కొంటున్నారు.

తెలంగాణా ప్రాంతంలో జూన్ నెలలో జరిగిన ఇంటర్మీడియెట్ పరీక్షల పత్రాలను అక్కడికక్కడే మదింపు చేసే కార్యక్రమం జూనియర్ కళాశాలల నుంచి జవాబు పత్రాలను దిద్దే వారిని దాదా మందిని సమీకరించవలసి రావడంవల్ల, రేపు మంగళవారం నాడు ప్రారంభమవుతుంది. త్వరలోనే జూనియర్ కళాశాలలను తెరుస్తారు. అప్పుడని నామమాత్రపు సిబ్బందితో పని చేస్తాయి. కొంత మంది జూనియర్ కళాశాల లెక్చరర్లను ఎస్. ఎస్. సి. పరీక్ష జవాబు పత్రాలను, ఇంటర్మీడియెట్ పరీక్షల జవాబు పత్రాలను దిద్దడానికి వినియోగించవలసిందిగా జూనియర్ కళాశాలల్లో పని చేసే తెలుగు లెక్చరర్లను ఎస్. ఎస్. సి. పరీక్ష జవాబు పత్రాలను, ఇంటర్మీడియెట్ పరీక్షల జవాబు పత్రాలను దిద్దడానికి వినియోగించవలసిందిగా జూనియర్ కళాశాలల్లో పని చేసే తెలుగు లెక్చరర్లను ఎస్. ఎస్. సి. పరీక్ష జవాబు పత్రాలను దిద్దే పనిని పూర్తిగా ఏకండరీ ఉపాధ్యాయులకే కేటాయించాలని వారు కోరుతున్నారు.

తెలంగాణా విషయంలో జరిగిన మదింపునుబట్టి చూస్తే వచ్చే విద్యా సంవత్సరం జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు అసాధారణమయిన రద్దీ ఏర్పడే సూచనలు కన్పిస్తున్నాయి. ఎస్. ఎస్. సి. పరీక్షల్లో చాలా ఎక్కువ మంది ఉత్తీర్ణులు కాగలరనుకొంటున్నారు. అదే విధంగా తెలంగాణాలో ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలను నవ్వే మాసంలో ప్రకటిస్తారు. అప్పుడు మూడేండ్ల డిగ్రీ కోర్సులకు కూడా మంచి రద్దీ ఏర్పడ గలదనుకొంటున్నారు.

హైదరాబాదులో బాలికలకు ఉద్దేశించి ఒక జూనియర్ కళాశాలను, నిజాంద్రాబాదులో మరో జూనియర్ కళాశాలను స్థాపించడానికి విద్యాశాఖవారు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది.

'ప్రజలను పత్రికలు చైతన్యవంతం చేయాలి'

శ్రీమతి నందినీ శతపతి విజ్ఞప్తి

కొచ్చిన్, జూలై 18: ప్రజలు తమ హక్కులకు మించి గాక బాధ్యతల విషయమై కూడా చైతన్యవంతం కావడానికి పత్రికలు కృషి చేయాలని రేడియో, సమాచారశాఖ సహాయ మంత్రి శ్రీమతి నందినీ శతపతి విజ్ఞప్తి చేశారు.

ఎర్నాకులం ప్రెస్‌క్లబ్ సమావేశంలో నేడు మాట్లాడుతూ, హెచ్చు మంది విద్యావంతులు, రాజకీయ చైతన్యం కలిగినవారు ఉన్న కేరళ వంటి రాష్ట్రంలో ప్రజల ఆలోచనాధోరణిని సక్రమ పంథాలో పెట్టవలసిన ముఖ్యమైన పాత్ర ఇక్కడి పత్రికలకు కలదనిఆమె చెప్పారు.

విశ్వవిద్యాలయాలుగా పి.జి. కేంద్రాలు మార్పు

వరంగల్‌లో ముఖ్యమంత్రి ప్రకటన: కాకతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు ఆతృత

(స్వకీయ విశేషము) వరంగల్, జూలై 18:

రాష్ట్రంలోని అన్ని పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలను క్రమంగా వరంగల్ పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాని విశ్వవిద్యాలయంగా మార్చడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి హరిజన, గిరిజన మహాసభకు ప్రారంభోత్సవం చేయడానికి ఇక్కడకు వచ్చారు. ఆయన విశేషములో మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం చాలా ఆతృతలో వున్నదని అన్నారు. అయితే కేంద్రం అనుమతిని కూడా పొందవలసి వున్నదని ఆయన చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డికి హనుమకొండ ప్రాంత అల్స్‌బంగారా దగ్గర జేరాది హరిజనులు, గిరిజనులు ఘనమైన స్వాగత మిచ్చారు.

రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలపై ఫిర్యాదులు

పరిశీలనకు ప్రత్యేక సంఘం ఏర్పాటు: ప్రభుత్వ సంకల్పంపై శ్రీ జి. సంజీవరెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగాలకు రిక్రూట్ చేయడంలో స్థానికులకు రక్షణ కల్పించడానికి చట్టం జరుగుతున్నదనే ఫిర్యాదులు గురించి పరిశీలించడానికి ఒక కమిటీని నియమించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలో ఉన్నదని, రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

అఖిల ఆంధ్రప్రదేశ్ షాపు గుమాస్తాల సమాఖ్య 15వ వార్షిక సమావేశం ప్రారంభిస్తూ మాట్లాడిన సందర్భంగా శ్రీ సంజీవరెడ్డి పై విషయం చెప్పారు.

షాపు గుమాస్తాలకు కనీస వేతన సంఘాన్ని నియమించాలనే ప్రతిపాదనపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తైకొన గలదని కార్మిక మంత్రి తెలియ చేశారు.

సమావేశానికి వచ్చిన కొందరు ప్రతినిధులు చేసిన ఫిర్యాదులను గురించి ప్రస్తావిస్తూ, కార్మికి చట్టాలను గట్టిగా అమలు జరిపే నిమిత్తం, త్వరలో రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని నియమించడం జరుగుతుందని తెలిపారు.

షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్లను యజమానులు రాత్రుల 8—30 గంటలకే మూసివేయాలని యజమానులను ఆదేశిస్తూ ప్రభుత్వం ఒక నోటిఫికేషను జారీ చేయగలదని ప్రతినిధులకు మంత్రి హామీ యిచ్చారు.

విశాఖపట్నమైన పారిశ్రామిక సంబంధాల చిక్కులు కార్మిక మంత్రి గట్టిగా సమర్థించారు.

ఒకపరిశ్రమకు సంబంధించి ఒకే యూనియన్ ఏర్పాటు జరగాలనే లక్ష్యంతో ఆ బిల్లును తీసుకు రావటం జరుగుతుందని ఆయన చెప్పారు.

బిల్లును గురించిన వివరాలు రాజకీయ దురుద్దేశాలతో కూడినవిగా ఆయన ఖండించారు. పరిశ్రమలలో రాజకీయ ప్రేరేపిత సమ్మెలను ప్రభుత్వం సహించదని, సమ్మెలు న్యాయమైన కోర్కెల కోసం జరిగేవి అయితే కార్మికులకు తోడ్పడ గలదని ఆయన చెప్పారు.

సభకు షాపు గుమాస్తాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్ అధ్యక్షత వహించారు.

అక్రమమైన సమ్మె జరిపిన కార్మికులకు నాలుగేండ్ల జైలుశిక్ష విధించే ఏర్పాటు బిల్లులో పొందుపరచడానికి పంజాబ్ సంఘం నాయకుడు శ్రీ బి. ఎస్. మహదేవ్ సింగ్, వివరం వ్యక్తం చేశారు. న్యాయమైన హేతుబద్ధమైన ఇబ్బందులు లేకుండా కార్మికులు ఎక్కడా సమ్మె చేయరని ఆయన పేర్కొన్నారు. వారు సమ్మె చేశారంటే, మేనేజిమెంటువారు అక్రమ పద్ధతులకు దిగారని అర్థం. అందుకని ప్రభుత్వం యీ అంశాన్ని పూర్తి చేయాలి అని శ్రీ మహదేవ్ సింగ్ అన్నారు.

శ్రీ కె. ఎస్. నారాయణ, ఎం. ఎల్. ఎ., తదితరులు మాట్లాడారు.

కైరో, జూలై 18: జోర్డానులో పాలస్తీనా గెరిల్లాలపై ప్రభుత్వ దళాలు జరుపుతున్న దాడులను, రాబట్ తిరుగుబాటు విషయమైన తరువాత మొరాక్కో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈజిప్టు, లిబియా, సిరియా, సూడాన్ నాయకులు తీవ్రంగా విమర్శించారు.

కారు అమ్మకము

బాగా పనిచేయుచున్న 'మారిస్ 8' జనవరి అందమైన ఇంగ్లీషు కారు, గెలవుకు 40 మైళ్లు నడుచును. ధర రూ. 4500/— లేక దగ్గరి బేరం. వివరాలకు: ఎ యస్. మూర్తి, అశోక నగరు, నెల్లూరు. (ఆంధ్ర)

ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్
1971—72 నేషనల్ లోన్ స్కాలర్‌షిప్ స్కీము
నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ నుండి అర్హతనిచ్చే పరీక్షకుందు ఉత్తీర్ణులై అయిన వారాదేశములో తు రాష్ట్రమునందు ప్రస్తుతము చదువు విద్యాకూడా అర్హులైన అభ్యర్థులందరు 1971—72 లో లోన్ స్కాలర్ షిప్పులు గుర్తుకై దరఖాస్తులు దాఖలు చేయు కోరదగినది.

2. అర్హతలు: (ఎ) అభ్యర్థులు బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ స్టడీస్ మరియు, ఎస్. ఎస్. ఎల్. సి., హెచ్. ఎస్. సి., హెచ్. ఎస్. సి., ఎం.సి) అ యందు రాష్ట్రమునందలి మూడు కూనిపర్యిటలు వార్షికే నడుపునట్టి పై కోర్సులందు, రెండు యేండ్ల ఇంటర్మీడియేట్ కోర్సు, మెట్రిక్యులేషన్, పి. యు.సి., ఐ.ఎ., బి.ఎస్.సి., బి. కామ్., ఎం. ఏ, ఎం. ఎస్.సి. ఎం. కామ్ మరియు బి. ఇ., ఎం. బి. బి. ఎస్. వగైరాలవంటి వృత్తి విద్యాకోర్సులు పాసై ఒకే దఫా మొత్తము మార్కులలో 50% పైగా మార్కులు పొందిన వారందరు కోరుకున్న చేయవచ్చును. 2 వ దఫా ప్రయత్నించి పరీక్ష అయిన విద్యార్థు కెవరుకూడా దరఖాస్తు చేయరాదు.

(బి) ఉద్యోగులకై యేర్పాటు చేయబడిన ఆదాయపు పన్ను, కాలేజీయంతు, కరస్పాండెన్సు కోర్సులు చదువుచున్నవారు, పుల్ టైమ్ ఉద్యోగమునందున్న అభ్యర్థులు యీ స్కాలర్ షిప్ పొందుటకు అనర్హులు. టీచర్ ట్రేనింగ్ కు మాత్రం యీ నిబంధన వర్తించదు.

(సి) 1970—71లో తల్లిదండ్రుల కొలుసరి ఆదాయము రు. 6000/— లకు మించకూడదు జీతము పొందు తల్లిదండ్రులకు వారి వారికి ఆదాయపుపన్ను చెల్లించు వారికు వారి జీతం మాత్రమే లెక్కకు తీసికొనబడును పొన్ను గ్రాడ్యుయేట్ కోర్సు చదువుచున్న విద్యార్థులకు యీ నిబంధన వర్తింపదు

3. ఈ లోన్ స్కాలర్‌షిప్ యొక్క కతడి విద్యార్థి చదువుచున్న కోర్సు వ్యవధిలోపు కాలానికు రు 720 నుండి రు 1750 వరకు పెంచబడును ఈ లోన్ స్కాలర్‌షిప్పు కోర్సులో చేరిన తేదీ నుండి మార్చి ఆఖరు వరకు అమలునందుండ గలదు

4. ఈ బుకుమ ము పొందువారు వారి కోర్సు పూర్తి అగు వరకు వారు పొందగల బుకుమకు ఒక బాంగు ప్రామిసరీనోటు వ్రాసియివ్వవలెను.

5. బుకుమ పొందినవారు తాము సంపాదించుటకు ప్రారంభించిన ఒక యేడాది తరువాత నుండి గాని లేక కోర్సు పూర్తి అయినది లాగాయతు మాదు యేండ్ల తరువాతనుండి యేది ముందైనా ఆతేదీనుండి చెల్లించవలెను. చెల్లించవలసిన వాయిదా మొత్తములను సక్రమముగా చెల్లించవలసిన తేదీనుండి చెల్లించే యెడల యీ మొత్తముపై వడ్డీయుండదు. అభ్యాసపూర్తి పొందిన విద్యార్థులకు వారు సంతృప్తికరముగా పూర్తి చేసిన ఒక యేడాది కర్చీకు ఒకటికి 1/10 వంతున వారు పొందిన బుకుమ చెలించుట తగ్గించబడును.

6 అభ్యర్థి పై తరగతికి ప్రమోషన్ పొంది కోర్సు సాగిస్తూవున్నయెడల, లోన్ స్కాలర్‌షిప్పుకూడా కొనసాగించబడి, మంజూరు కలుబడును లేదా అండర్ గ్రాడ్యుయేట్ స్టడీస్ నందు పై తరగతికి ప్రమోషన్ పొంది కూడా బి. ఏ బి. ఎస్.సి., బి.కామ్., ఎం.బి. బి ఎస్ వగైరాలవంటి ఫైనల్ యేడాది పరీక్ష నందు 50 శాతము మార్కులతోను, ఉత్తీర్ణులైయున్నను యీ స్కాలర్‌షిప్పు మంజూరు తగలదు ఇదివరకే షినల్ లోన్ స్కాలర్ షిప్పు పొందియున్న వారైన నిర్ణీత ఫారములో కిమ్యూయల్ కు దరఖాస్తు చేయవలెను. కిమ్యూయల్ దరఖాస్తు చేయువారు కొత్త అభ్యర్థుల కోరకై గల ఫారమునందు కిమ్యూయల్‌కు వ్రాయరూదదు.

దరఖాస్తుతో యీ క్రింది డాక్యుమెంటు తప్పక జతపరచవలెను

(ఎ) ఇటీవల తీసిన్న పాస్‌పోర్టు పరిమాణం గల ఫోటో (బి) అర్హతనిచ్చే పరీక్ష యందు పొందిన మార్కులు పట్టీపైన గజిటెడ్ ఆఫీసరు సంతకముగల సర్టిఫికేటు (సి) కడపటి చదివిన ఇన్‌స్టిట్యూషన్ నుండి పొందిన కాండక్టు సర్టిఫికేటు మరియు పుట్టిన తేదీ తెలుపు సర్టిఫికేటు.

7. దరఖాస్తులు నిర్ణీత ఫారములో దాఖలు చేయవలెను. వీనిని ఆయా సంస్థల ప్రధానాధికారినుండిగాని, లేక డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ వారి ఆఫీసునుండి గాని (40 పై) స్టాంపు మరియు స్వంత అడ్రసు గల కవరు పంపి, పొంది, భర్తీచేసి, తేదీ 1—10—71 న లేక అంతకు ముందుగా డైరెక్టరునకు, ఆయా సంస్థల ప్రధానాధికారుల ద్వారా పంపవలెను.

వృత్తి విద్యాశిక్షణశాలలందు చదివే విద్యార్థులు యీ కళాశాలలందు ఆచార్యులుగా చేరుటలో కలుగు బాధ్యత లేదియు లేకున్న యెడల, కళాశాలలో చేరిన 15 దినములలోగా తమ దరఖాస్తులను సంపూర్ణముగా అనుమతింపగలరు.

సక్రమముగా పంపని దరఖాస్తులు, మరియు కుదువు తేదీ దాటిన తరువాత దాఖలగు దరఖాస్తులు, ఆలోచింపబడక వెంటనే తిరస్కరింపబడగలవు. అభ్యర్థుల యెడ్డిక వృత్తంగా మార్కుల సంఖ్యనుమరించి పొందిన మెరిట్ క్రమము ప్రకారము డైరెక్టరుగారు లక్కిక్క పరీక్షకు కేటాయింపబడిన కోటా మనుసరించి, జరుపబడును.

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్.

విద్యార్థినులకు గిన సిలబస్

యుజగూ స్త్రీల కళాశాలలో క్టర్ ... చన

హైదరాబాద్, జూలై 18 : ఉపాధ్యాయులు విద్యను బోధించే విషయంలోనే కాకుండా విద్యార్థులకు మార్గదర్శకంగా వుండే విధంలోకూడా శిక్షణ యివ్వాలని ఉస్మానియా విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు డా. జి. రామాచారి సత్యనారాయణ పేర్కొన్నారు.

నారాయణ గూడాలోని ఎన్. వి. ఆర్. వి. స్త్రీల కళాశాల విద్యార్థి సంఘానికి అయిన మొదటిసారి వార్షిక ప్రారంభోత్సవం చేశారు.

స్త్రీ సాధికారత కనుక సత్వరమే పరిష్కరించక పోయినట్లయితే విశ్వ విద్యాలయాలలో పట్టభద్రులు విద్యార్థులు నాశనం కాగలరని అయిన హెచ్చరించారు. విశ్వ విద్యాలయాలలో పరిస్థితి యిప్పుడే భయంకరంగా ఉన్నదని విద్యార్థుల సమస్య అపరిష్కృతమైనదని పంచిపోయినదని అయిన అన్నారు.

విద్యార్థినులకు ఉపయోగించగల కొత్త సిలబస్‌ను రూపొందించడానికి ఉపాధ్యాయినులు చొరవ తీసుకోవాలని ఆయిన సూచించారు.

స్త్రీ కళాశాలల్లో ప్రవేశ పెట్టడానికి ఉద్దేశించిన సంగీతశాస్త్రం సిలబస్‌ను విశ్వ విద్యాలయం అకాడమిక్ కమిటీల, సెనెట్ ఆమోదించాలని ఇప్పుడు యీ కోర్సును ప్రవేశ పెట్టేటట్లు కళాశాలలపై వున్నదని ఆయిన అన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఇందిరా స్వాగతం పలికారు. విద్యార్థి సంఘం అధ్యక్షురాలు కుమారి కె. నారాయణకుల నివేదిక సమర్పించారు. కార్యదర్శి కుమారి అబిదాబ్బాస్ వందన సమర్పణ చేశారు.

కేరళ పి.ఎస్.పి. చీలిక

(...)

సంఘం ఉపాధ్యక్షులు శ్రీమతి ఎం. ఎ. కరోజిని, శ్రీ పి. సి. థామస్, శ్రీ పొదిరా రాధాకృష్ణన్ సమావేశానికి హాజరు కాలేదు.

నిబంధనలు వ్యతిరేకంగా వోటు శేకరణలో రాష్ట్ర హోంమంత్రి శ్రీ ఎన్. కె. శేషన్, శ్రీ అళగేశన్ పున్నారు. జాతీయ కార్యవర్గం ఇప్పుడు అదేశాన్ని పాటించాలని వీరు కోరుతున్నారు.

నేటి కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ అట్టిల్ గల్ గోపాలన్ అధ్యక్షత వహించారు. మంత్రి వర్గంలోని ఏకైక పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ ఎస్. కె. బాలకృష్ణన్ కూడా హాజరయి నారు.

కార్యవర్గ సమావేశం ఒక గంటసేపు జరిగింది. జాతీయ పార్టీ అదేశానికి రాష్ట్ర శాఖ కట్టుబడి ఉండవలసిన ఆవశ్యకతను గురించి క్రియాశీలుడు శివన్, విశ్వంభరన్, అభిప్రాయపడ్డారు. సమావేశం ప్రారంభంలో మాట్లాడినట్లు తెలుస్తోంది. దేశంలోని రాష్ట్రపార్టీలు విధిసిక్రమణకు ఈ రాష్ట్ర ఒక్కటే లోబడ్డగలదని వారు చెప్పారు.

ముఖ్యమంత్రితో కొత్త కాంగ్రెస్ నాయకుని చర్చ

యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గంలో కొత్త కాంగ్రెసు చేరడానికి సంబంధించిన విషయాలపై ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ కేరళ ప్రదేశ్ కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కె. విశ్వనాథన్ నేడు సుమారు గంటసేపు సంప్రదింపులు జరిపారు.

మంత్రివర్గంలో చేరవలసినదిగా కొత్త కాంగ్రెసుకు ముఖ్యమంత్రి ఆహ్వానం అప్పగించారు.

శ్రీ విశ్వనాథన్ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, ముఖ్యమంత్రితో నేటి చర్చల ఫలితాన్ని తమ పార్టీ అధిష్టానవర్గానికి తెలియజేయగలమని చెప్పారు. కొత్త కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో ఈ పార్టీ చేరడం ఆధారపడి ఉంటుందన్నారు. అయితే ఈ విషయంపై చర్చకు బోర్డు ఇంకా తేదీని నిర్ణయించలేదు.

ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ పత్రికలవారితో మాట్లాడుతూ, ఈ సమస్య ఖరారు రూపం దాల్చడానికి పలుమార్లు సంప్రదింపులు జరుపవలసిన అవసరం ఉండవచ్చునన్నారు. శాఖల పునర్విభజన కూడా ఈ సమస్యలో ఉత్పన్నం అవుతున్నదనున్న ఇండియాలోని పార్టీలు ఏకస్వరంగాగాని, పి. డి. విధిగాగాని సంప్రదింపులు జరుపవచ్చునన్నారు.

కనబడుటలేదు

మాదేటి నుబ్రహ్మణ్యం తి. 11.7.71 నుండి కనిపించుటలేదు. ఆచూకీ తెలిసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. ఎత్తు 5అ 4అం. వామవర్ణం. గుండు చేసుకుని ఉన్నాడు. నీవు కనిపించకుండా వెళ్లినది మొదలు తల్లిదండ్రులు, బంధువులు విచారముగా నున్నారు. వెంటనే తిరిగిరావలెను. నిన్ను ఎవరూ ఏమీ అనము. ఇట్లు

మాదేటి గోపాలకృష్ణమూర్తి, కాపుభూనుపేట్, బూట్లతలూకా.

ఎస్. వి. యు. కాలేజి హాస్టల్స్ ఫార్ మెన్, తిరుపతి.

పై హాస్టల్సుకు అనుభవజ్ఞులైన కళాశాల మరియు మాంటెసోరి వంటవాళ్ళు, మరియు స్త్రీవర్జ్ కావలెను. అర్హతలు జీతము అనుభవమును బట్టి జీతము ఇవ్వబడును.

కోరదగిన అనుభవము యొక్క పూర్తి వివరములు తెలుపుతూ, రిజిస్టర్డ్ పోస్టులో యొక్క కాపీలు జతపరిచి 30—7—1971 తేదీన లేక అంతకు ముందుగా చేరునట్లు దరఖాస్తు పంపగోరవలసినది.

ప్రిన్సిపాల్ & వార్డన్.

భారత్, ఈజిప్టుల మధ్య వాణిజ్యం తగ్గుదల

కొత్త ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపించడంలేదని అభిజ్ఞ వర్గాల వెల్లడి

కైరో, జులై 18: భారత్—ఈజిప్టుల మధ్య వాణిజ్యం దెబ్బతిన్నదని అధ్యక్షుడు అన్వర్ సాదాత్ ఈ వాణిజ్య సంబంధాల పునరుజ్జీవనం కనుపించడంలేదు.

రెండు దేశాలమధ్య వాణిజ్య రంగంలో ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించుకోడానికి సంప్రదాయ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఈజిప్టు ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించింది. కానీ పార్లమెంటు బడ్జెట్ సమావేశం జరుగుతున్నందున ప్రస్తుతం కైరో రాజధానిని భారత విదేశ వాణిజ్య మంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా ఈజిప్టు ప్రభుత్వానికి పర్యటనం పంపారు.

1970—71 వాణిజ్య ఒప్పందం గత జూన్ 30 తేదీతో ముగిసింది. అధ్యక్షుడు భుట్టో కొత్త ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపించడంలేదు. భారత్, ఈజిప్టుల మధ్య వ్యాపారసంస్థలలో జరగడంలేదని పేర్కొనబడింది.

గతకొన్నేళ్లుగా అభివృద్ధి చెందుతూ వస్తున్న వాణిజ్య సంబంధాలు నేడు స్తంభించిపోయాయి.

350 లక్షల రూపాయల విలువగల ప్రత్తిని భారతకు సరఫరా చేయగలనని, ఈ విలువగల మరొకటి రకాల వస్తువులను భారత్ తనకు సరఫరా చేయాలని ఈజిప్టు కోరింది. కాని ఈజిప్టు కోరిన మూడు వస్తువుల ఖరీదు 3.5 కోట్లకు మించి వుంటుందని భారత్ అభిప్రాయపడింది.

ముడి నూనెను సరఫరాచేస్తే వాణిజ్యం సమతాస్థితిలో వుండగలదని భారత ప్రభుత్వం ఈజిప్టుకు తెలిపింది. కాని దీని కాలిక ప్రాతిపదికపై ముడి నూనెను సరఫరా చేయడానికి ఈజిప్టు అంగీకరించలేదు.

కాబు వ్యవహారాలకు ప్రతిపదికపై హెచ్.ఎన్ గుప్తా నూనె బాండ్లను పంపడానికి కైరో సమావేశానికి వెళ్లినట్లు తెలియవచ్చింది.

గోపాలపేటలో మహిళలకు శిక్షణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు జూలై 18 : మహబూబ్ నగర్ జిల్లా గోపాలపేటలో ఉస్మానియా విశ్వ విద్యాలయంవారు ఒక కోర్సును మంజూరు చేశారు. తొలుత ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.

మహిళా సంక్షేమ కార్యక్రమాల కింద గోపాలపేట యువజనసంఘంవారు ఆ కోర్సును నిర్వహిస్తారు. ఈ కోర్సు నిర్వహణకు విశ్వ విద్యాలయంవారు రు 15 వేలు గ్రాంటు మంజూరు చేశారు. ఆగస్టు నుండి ఈ తరగతులు నిర్వహిస్తారు.

18—30 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆసాధ స్త్రీలు, విధవరాండ్రు ఈ తరగతులలో చేరడానికి అర్హులు. 30 మంది స్త్రీలకు ఈ తరగతులలో చేరడానికి అవకాశం ఉంది. అందులో 20 మందికి నివాస సౌకర్యం ఉంటుంది.

అయిదు ఆరు తరగతులు చదివిన వారు ఈ తరగతులలో చేరడానికి దరఖాస్తు చేయవచ్చు.

గోపాలపేట యువజన సంఘం అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

రెండు సంవత్సరాలు ఈ కోర్సును జయప్రదంగా పూర్తి చేసిన తరువాత వారు గ్రామ సేవికలుగా తదితర సంక్షేమ సంస్థలలో పని చేయడానికి అర్హత కలుగుతుంది.

శ్రీ బి. జంగిరెడ్డి యువజన సంఘాన్ని అభినందించారు.

హైదరాబాదులో పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకిశాఖ ఏర్పాటు

జులై 19 నుంచి పని ప్రారంభం: వివిధ ఆర్థిక సహాయ సంస్థల కార్యకలాపాల సమన్వయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 18. భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు శాఖ ఒకటి మన రాష్ట్రం ప్రాంతీయ కార్యాలయం పర్యవేక్షణ క్రింద 1971 జులై 19వ తేదీనుంచి హైదరాబాదులో పనిచేయ నారంభిస్తుంది.

ఈ బ్రాంచి కార్యాలయానికి ఒక మేనేజరు ఉంటారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల అభివృద్ధితో ముఖ్యంగా విద్యుత్ తరగతి, లఘు పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ, బ్యాంకులు, తదితర ప్రాంతీయ ఆర్థిక, అభివృద్ధి సంస్థలతో సన్నిహిత నిర్వహణ సంబంధాలను ఈ శాఖ సంపాదించుకుని సమన్వయాన్ని కలిగి ఉంటుంది.

పారిశ్రామిక రంగలలో సృజనాత్మకమైన ఉత్పాదనలను జనింపజేసే బాధ్యతను, రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ, ఆయా ప్రాంతాలలోని ప్రముఖ బ్యాంకుల సహకారంతో అభివృద్ధి కృషిని ప్రారంభించే బాధ్యతను నిర్వర్తించడానికి ఈ కార్యాలయంలో ఆగనంతగా ఏర్పాట్లు ఉంటాయి. ఎంతేకాకుండా మరింత నిర్మాణాత్మకంగా యీ పత్రికలకు సంబంధించిన ఉద్దేశాలను గ్రహించి, ఆ ఉద్దేశాలను తమ అధీనం ఉన్నట్లు తెలియజ్జుయితే ప్రాథమికప్రాజెక్టు నివేదికలను రూపొందించడం కోసం సలహా సంప్రదింపుల సౌకర్యాలను ఏర్పాటుచేయడానికి పథకాలను అమలుజరపడానికి ఆ పథకాలను చేపట్టే ఆర్థికాత్మక పారిశ్రామికవేత్తలకు కోసం అప్పగించడానికికూడా తగిన ఏర్పాట్లు ఉంటాయి.

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధిని శీఘ్రతరం చేయడంలో మరింత క్రియాశీలకమైన పాత్రను నిర్వహించడంలో రాష్ట్ర స్థాయి ఆర్థిక సహాయ సంస్థలకు గల అవకాశాలను అప్పగించడం కోసం భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకి ఇటీవల హైదరాబాదులో ఒక గోష్ఠిని నిర్వహించింది. రాష్ట్ర స్థాయి ఆర్థిక సహాయ సంస్థలకు, అఖిల భారత ఆర్థిక సహాయ సంస్థలకు ఒక సమన్వయ బృందం ఏర్పాటు అవసరమని గోష్ఠిలో నిర్ణయించడం జరిగింది.

హైదరాబాదులో పారిశ్రామికాభివృద్ధి బ్యాంకి బ్రాంచి కార్యాలయం ఏర్పాటువల్ల కొత్త పథకాల అవకాశాలను అన్వేషించడంలో సమన్వితత్వ చర్య తీసుకోడానికి తదితర చర్యలకు వీటు కలుగగలదని అభిప్రాయపడ్డారు. భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకి సంబంధ బుజాల రూపంలోను, ఇటీవల పెట్టుబడి పూచీ రూపంలోను గ్యారంటీలుగాను ఏగువమత రుణాల రూపంలోను అందే ప్రత్యక్ష సహాయం తదితర ఆర్థిక సౌకర్యాలు గురించి ఈ కార్యాలయం పారిశ్రామిక సంస్థలకు, సిగ్నమతిదారులకు రాష్ట్రంలోని తదితర అవుత్పాదక పారిశ్రామికవేత్తలకు తెలియపరుస్తూ ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సహాయ సంస్థవారు ఒక పత్రికా ప్రకటన జారీ చేస్తూ భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకునే సూక్ష్మ సంప్రదాయలోని ప్రాంతీయ కార్యాలయానికే ఆ దరఖాస్తు పెట్టుకోవాలని సూచించింది.

విశాఖపట్నం ఫెర్రోక్రోంప్లాంటు

ముఖ్యమంత్రికి శ్రీ పాంబశివరాజు విజ్ఞప్తి

విశాఖపట్నం, జులై 18 విద్యుత్‌బోర్డువారి విద్యుత్‌సరఫరాలేకుండా పెంపుదలవిధానంవల్ల ఫెర్రో ఎల్లాయిస్ కార్పొరేషన్ వారి రెండు పారిశ్రామిక సంస్థలను అక్కోబరు నెలలోపలనుండి మూసి వేయడానికి రాష్ట్రప్రభుత్వమువారు నిర్ణయించారు. విద్యుత్ బోర్డు వారి రేటు పెంపుదల విధానం పట్ల శాసన సభ్యులు శ్రీ పి. పాంబశివరాజు ఒక ప్రకటనలో తమ నిరసనను తెలియజేస్తున్నారు.

విశాఖపట్నంలో నెలకొల్పిన ఫెర్రోక్రోం ప్లేట్లు ప్రాక్టికల్ మూడుమాసాలనుండి పనివారికి ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని జీవనోపాధి కలుగజేస్తున్నదన్నారు.

విశాఖపట్నంలో నెలకొల్పిన ఫెర్రోక్రోం ప్లేట్లు ప్రాక్టికల్ మూడుమాసాలనుండి పనివారికి ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని జీవనోపాధి కలుగజేస్తున్నదన్నారు.

ఈ పరిశ్రమలు ఎక్కువ విద్యుత్‌ను వినియోగిస్తున్నాయని అందువల్ల విద్యుత్ బోర్డువారు పరిశ్రమలను మూసివేస్తే పెంచిన మొదటి రేటు ప్రకారం కోటి రూపాయల రాబడి తగ్గుతుందని పేర్కొన్నారు.

విద్యుత్ రేట్లు పెంపుదలవల్ల అనుబంధ పరిశ్రమలను ప్రారంభించాలన్న సంకల్పాన్ని వదలుకోవడమేగాక ఉన్నవాటిని కూడా మూసివేయాలని కార్పొరేషను నిర్ణయించింది. ఈ ఫ్యాక్టరీలకు ముడి పదార్థం మధ్యప్రదేశ్, ఒరిస్సా నుండి సమకూర్చుకుంటున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలనుండి ఈ పరిశ్రమలోకి తెలుగువారినే పనివారుగా తీసుకున్నారన్నారు.

ముఖ్యమంత్రి వోళ్యం కలుగచేయుటకు విద్యుత్ సరఫరా కొత్త రేట్లు ఈ ఫ్యాక్టరీకు వర్తించకుండా చూడాలనుకోరారు.

పరిశ్రమలను మూసివేస్తే వేలాదిమంది జీవనాధారం కోల్పోయి దేశానికి లభ్యమయే విదేశ మారకం కూడా తగ్గిపోతుంది.

ఫ్యాక్టరీని నందర్శించవలసిందిగా కూడా ముఖ్యమంత్రిని ఆయనకోరారు. (స్వ.వి.)

జాతీయ సమస్యలపై అఖిలపక్ష సమావేశం

గాంధీ శాంతిమండలి ఏర్పాటు: సి. పి. ఐ. మార్క్సిస్టులకు ముఖ్యుల ఆహ్వానం

న్యూఢిల్లీ, జూలై 18 : బంగ్లాదేశ్‌లో నెలకొని ఎదుర్కొంటున్న కీలక సమస్యలను గురించి చర్చించడానికి గాంధీశాంతి మండలి వారు ఏర్పాటు చేయనున్న సమావేశంలో పాల్గొనేందుకు, సి. పి. ఐ., మార్క్సిస్టు పార్టీలు తప్ప అన్ని జాతీయపార్టీల నాయకులు ఆంగీకరించారు.

ఈ సమావేశం ఇండోర్‌లో ఆగస్టు చివరి వారంలోగాని సెప్టెంబర్ మొదటి వారంలోగాని జరుగుతుంది. సమావేశానికి ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రారంభోత్సవం చేయగలరని భావిస్తున్నారు.

సర్వోదయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ నేడు యీ విషయాలను తెలియజేస్తూ తమ సంఘంవారు యీ సమావేశం ఏర్పాటు గురించి వెయ్యమంది ప్రముఖులకు సర్వేపల్లి పంపగా రెండు వందల మందివారు ప్రత్యుత్తరాలు వ్రాశారని ఆయన అన్నారు. జవాబులు పంపిన వారిలో ప్రధాని శ్రీమతి గాంధీతో సహా అందరు జాతీయ పార్టీల నాయకులుఉన్నారు.

అభిప్రాయాలతో ఉత్పన్నమైన సమస్యలు ఉన్నందున తమపార్టీ యిట్టి సమావేశంలో పాల్గొనబోదని మార్క్సిస్టు పార్టీ వారు కుడు శ్రీ సరోజ్ముఖర్జీ జవాబిస్తూ, సి. పి. ఐ. నుండి ఎట్టి లేఖ అందలేదని శ్రీ దివాకర్ అన్నారు.

విశ్వనాథకు జ్ఞానపీఠం బహుమతి

వారిలాల సత్కారం

హైదరాబాద్, జూలై 18: "మహాకవి విశ్వనాథసత్యనారాయణకి భారతీయ జ్ఞానపీఠం బహుమతి లభించడం ఆంధ్రులకు గర్వకారణం. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ మహా పండితుడు అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు యిక్కడ అన్నారు.

ఆయన యింకా చెప్పారు: "వారికి తెలియజేసినాగాని బందరు ఆంధ్ర జాతీయ కళాశాలలో 1923 లో నేను ఒక రోజు విద్యార్థిగా వుండే అదృష్టం కలిగింది. శ్రీ విశ్వనాథసత్యనారాయణగారికి ఈ బహుమానం యివ్వడం శ్రీ సత్యనారాయణగారి పైదమ్మ కృతి గౌరవించడం అవుతుంది. దాని మూలంగా బాలకవిత్వంలో తెలుగు భాష కూడా ఒకటి వున్నదని, ఆ భాషను గౌరవించవలసిన పాఠశాలలు, వున్నారని ప్రతిజ్ఞపుట్టింది. పుట్టి నుంచి తెలుగుభాషకు మరింత ఉన్నత స్థానం కల్పించేటట్లుకు తెలుగు రచయితలు కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

బంగ్లా శరణార్థుల బాధ: తూర్పుజర్మనీ ఆందోళన

— ఉథాంట్‌కు లేఖ

తూర్పుబెర్లిన్, జులై 18 : తూర్పు బెంగాల్ శరణార్థుల భవిష్యత్తు పట్ల తూర్పు జర్మనీ విదేశాంగమంత్రి అల్బర్ట్ నోర్డెన్ ఆందోళన వ్యక్తం చేస్తూ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు ఒక లేఖ వ్రాశారని తూర్పు జర్మనీ వార్తా సంస్థ ప్రకటించింది.

శరణార్థుల పట్ల ఆందోళనను వ్యక్తం చేస్తూ మే 21న, జూన్ 16న ఉథాంట్ చేసిన విజ్ఞప్తులలో తమ ప్రభుత్వం కూడా భాగం పంచుకుంటున్నదని ఆయన తెలిపారు.

గత నెలలో భారత ప్రభుత్వానికి తాము బర్గ్లా శరణార్థులకై సుమారు 123 వేల పౌండులు సహాయం చేశామని కూడా ఈ లేఖలో పేర్కొన్నారు.

బంగ్లా సమస్యపై అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ, జులై 18: బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమానికి పద్దతుగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి అఖిలపక్ష సమావేశం సంభవాన్ని ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం నిశ్చయించింది.

కార్యక్రమాన్ని రూపొందించడానికి ఈ నెల 24వ తేదీన ఒక సమావేశ జరుగుతుంది.

పాకిస్తానుకు అమెరికా అయుధాల సరఫరాను, ఇస్లామాబాద్‌లోని పౌరులకు చైనా మద్దతును నిన్న జరిగిన ప్రతినిధుల సభ ఖండించింది.

ఈ సమావేశాలకు ఢిల్లీ ప్రదేశ్ మితవాద కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఘనశ్యామ్, ఢిల్లీ రిపబ్లిక్ పార్టీ అధ్యక్షుడు శ్రీ జిపోలాల్, ఢిల్లీ ప్రదేశ్ కొత్త కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పాల్. కె. ఎల్. భగత్, ఢిల్లీ యువజన సమాఖ్య, శాంతిమండలి, అఖిలభారత ట్రేడ్ యూనియన్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

టుంకు అబ్దుల్ రెహమాన్ యాహ్యాఖాన్‌తో చర్చలు

ఇస్లామాబాద్, జులై 18 : మలేసియా మాజీ ప్రధాని టుంకు అబ్దుల్ రెహమాన్, నిన్న ఇక్కడ పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌ను కలుసుకుని తూర్పుబెంగాలు పరిస్థితిపై చర్చించారు.

తూర్పుబెంగాలుకు ఏ మేరకు సహాయం అవసరమో అంచనా వేయడానికి రెహమాన్ త్వరలోనే వస్తారు. ఆయన భారతకు కూడా వస్తారు.

యాహ్యాఖాన్‌తో విభేదాలు: భుట్టో ప్రకటన

రావల్పిండి: పాకిస్తాన్‌లో పౌరపరిపాలనవర్తాలు చేయడంలోయాహ్యాఖాన్ సైనికప్రభుత్వానికి, తమ పీపుల్స్ పార్టీకి మధ్యగల విభేదాలు ఏర్పడ్డారం కాకపోతే పాకిస్తాన్‌కు దురదృష్టకరమేనని శ్రీ భుట్టో నిన్న ఇక్కడ చెప్పారు.

అధికారం బదిలీకి సంబంధించి యాహ్యాఖాన్‌తో నిన్న శ్రీ భుట్టో రెండవ దఫా 5 గంటలపాటు చర్చలు జరిపారు. అయితే తమ విభేదాలు పరిష్కారం కాగలవనే ఆశిస్తున్నామని శ్రీ భుట్టో చెప్పారు.

బంగ్లా సమస్యలకు బలవంతంగా పాకిస్తానీ సిద్ధాంతాల ప్రబోధం

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ ప్రజలపై పాకిస్తానీ సిద్ధాంతాలను తూర్పు పాకిస్తానీ సైనికాధికారులు బలవంతంగా రుద్దుతున్నట్లు కనిపిస్తోంది.

తూర్పు బెంగాల్ సైనిక గవర్నరు జనరల్ టిక్కాఖాన్ తమ రాష్ట్రంలో పాకిస్తాన్ వ్యవహారాల అవాదమని ఏర్పాటుచేస్తూ ఒక లక్ష్యాన్ని జారీ చేశారు.

ఈ ఆదేశం పాకిస్తాన్ వ్యవహారాలను గురించి ముఖ్యంగా పాకిస్తాన్ స్థాపన జరిగిన విధానం గురించి సరిశోధనలు చేస్తుందని రేడియో పాకిస్తాన్ తెలిపింది.

సత్యమే పాకిస్తాన్‌లో మొదటిగా విద్యా బోధనకు తూర్పు పాకిస్తాన్‌లోని విశ్వవిద్యాలయాల సంస్కరణకు టిక్కాఖాన్ ఇది ఏకకే ఉద్దేశించారు. ఆ విధంగా ఆదేశాలు కూడా జారీ చేశారు.

బందరులో ఎల్.ఐ.సి. ఆఫీసు భవనం

విజయవాడ, జులై 18 : మచిలీపట్నంలో 24 లక

ఆస్థిహక్కు సహజ సిద్ధమైనది కాదు

పార్లమెంటు కాంగ్రెసు పార్టీ ఏర్పాటుచేసిన సదస్సులో అటార్నీ జనరల్ నిరే డే వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూలై 18: ఆస్తిహక్కు సహజ సిద్ధమైనదేమీ కాదు అన్న అభిప్రాయాన్ని, ఆర్థిక సమానతలు సాధించేందుకు ప్రజలఆర్థిక స్వేచ్ఛ రాజ్యాంగానికి మూల సూత్రమన్నవాదాన్ని అటార్నీజనరల్ శ్రీ నిరేడే వ్యక్తం చేస్తున్నారు అని అటార్నీజనరల్ శ్రీ నిరేడే వ్యక్తం చేస్తున్నారు అని చెప్పారు.

"మన రాజ్యాంగం—సామాజిక, ఏకకర్తవ్యం అన్న పాయపై కొత్తకాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నిర్వాటు చేసిన సదస్సులో పాల్గొంటూ, మార్పు అవసరం కనిపిస్తున్నది రాజ్యాంగ నిర్మాతలు భావించారనటానికి శ్రీ డే అన్నారు.

శ్రీ డే ఈ సందర్భంలో గోలక్‌నాథ్‌కేసును ప్రస్తావించి, సుప్రీంకోర్టు అతిస్వల్పమైన మెజారిటీతో ఈ కేసులో ఇచ్చిన తీర్పు "పరిపాటని స్పష్టంగా తెలుస్తున్నదనీ, సవరణలు చేయడానికి పార్లమెంటుకు అధికారాలు ఉండే ఫెడరల్ రాజ్యాంగం మూలసూత్రాలనే అది నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు.

రాజ్యాంగంలో మార్పు అవసరమని, ఆ మార్పు ఎంత త్వరగా జరిగితే అంతమంచిదనీ కూడా ఆయన తెల్పారు.

న్యాయమూర్తి శ్రీ ఎస్. కె. దాస్ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ, గోలక్‌నాథ్ కేసులో యివ్వబడిన తీర్పును పునఃపరిశీలించవలసిన అవసరం కలదన్న అటార్నీ జనరల్ అభిప్రాయంతో తాము ఏకీభవిస్తున్నామన్నారు.

అయితే న్యాయమూర్తులు సామాజిక ప్రగతికి అడ్డువస్తే వారిని అభిశంసించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ అవధూతసింహ వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని ఆయన ఆక్షేపించారు. న్యాయమూర్తులను అభిశంసించాలని జనం ఆలోచించరాదు. న్యాయమూర్తులు మానవమాత్రులే కనుక తప్పులు చేసే అవకాశం లేక పోలేదు అని న్యాయమూర్తి శ్రీ దాస్ వివరించారు.

తమ పార్టీ ప్రజలకు యిచ్చిన వాగ్దానాన్ని అనుసరించి అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించి అయినా దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి కృతనిశ్చయమై ఉన్నదని కొత్తకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్, పార్లమెంటు సభ్యుడు శ్రీ డి.పి. సింగ్ అన్నారు.

లోకసభ సభ్యుడు శ్రీ డి. పి. సింగ్ [illegible] రాజ్యాంగాన్ని సవరించే [illegible] అధికారంపై [illegible] ఉండాలన్నారు.

తీవ్ర అస్వస్థతకు లోనైన జెండా సింగ్

పరిస్థితి మెరుగుపడినట్లు డాక్టర్ల వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 18: రెండు రోజుల క్రితం మెదడు రక్తనాళాలలో రక్తప్రసారం నిల్చిపోయి తీవ్ర అస్వస్థతకు లోనైన పార్లమెంటు సభ్యుడు శ్రీ జెండాసింగ్ (ఉత్తరప్రదేశ్ హోమ్ వ్యవసాయమంత్రి) పరిస్థితి నిన్న కొంత మెరుగుపడింది.

ఆయన శరీరంలో రక్తపీడనం ఇప్పుడు అదుపులోకి వచ్చింది.

విల్లింగ్టన్ నర్సింగ్‌హోమ్‌కు చెందిన డా: ఆర్. కె. కరోలి, లక్నోకు చెందిన డా: డి. ఎన్. శర్మ నిన్న ఉదయం శ్రీ జెండాసింగ్‌ను పరీక్షించారు.

శ్రీ జెండాసింగ్ క్రమేపీ స్పృహలోకి వస్తున్నారని వారిలో ఒకరు ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీ సింగ్ కుటుంబ సభ్యులు మొన్న రాత్రి ఇక్కడకు వచ్చారు.

—:o:—

లిబియాలో భారత రాయబారి

తల్వార్‌ఖాన్ నియామకం

న్యూఢిల్లీ, జూలై 18: మహారాష్ట్ర కానన సభ్యుడు శ్రీ జె. హెచ్. తల్వార్‌ఖాన్ లిబియాలో భారత రాయబారిగా నియమించబడినట్లు విదేశ వ్యవహారాల శాఖ నిన్న యిక్కడ ప్రకటించింది.

శ్రీ తల్వార్‌ఖాన్ త్వరలో ఈ పదవిని స్వీకరిస్తారు.

శ్రీ తల్వార్‌ఖాన్ 1917లో జన్మించారు. బొంబాయిలోనూ, లండన్‌లోనూ చదువుకున్నారు. ఇదివరలో ఆయన మహారాష్ట్ర ప్రభుత్వంలో సుంత్రిగా పని చేశారు. పలు సంవత్సరాలుగా రాష్ట్ర శాసన సభ సభ్యులుగా ఉంటున్నారు.

—:o:—

శరణార్థుల రక్షణకై పసి పసు 'పొట్టను పెట్టుకున్న' కన్నతల్లి

ముజీబ్‌నగర్, జూలై 18 : భారతదేశానికి వరీదా పూర్ నుంచి వస్తూవున్న 50 మంది శరణార్థుల ప్రాణాలను కాపాడే వుద్దేశంతో ఒక తల్లి తన ఆరు మాసాల పసిబిడ్డనుచంపు కున్నప్రాదయనిదారక గాథ ఒకటి మొన్న వెలడైంది.

పాకిస్తాన్‌నుంచి భారీ చేసి వస్తూవున్న యీ శరణార్థుల పోలీస్‌నగర్ దగ్గిరకి వచ్చేసరికి వారికి ఎదురుగా పాకిస్తాని సేనలు వస్తూ కనపడ్డాయి. వెంటనే సుమారు 50 మంది ఒక జనసమూహంలో రహదారికి వారు. పాక్ పైనికులు తాగా దగ్గిరగా వస్తూవున్న దశలో యీ తతంగం జరిగింది గల పసిపాప ఏడుపు ప్రారంభించింది. ఈ పాప ఏడుపు కనుక నాగా చెవినబడితే 50మంది ప్రాణాలు పోతాయి. అందుకనే తల్లి బిడ్డ కోరు [illegible] చేసింది. ఊపిరి ఆడక పసిబిడ్డ మరణించింది. శవ్యం శిశువును అలాగే గుండెలకదుముకుని తల్లి వారి పూర్ ముక్తిఫౌజ్ శిబిరం వారి తతిమా వారితో నడిచి వచ్చి అక్కడ స్నానం తప్పి పడిపోయింది.

ముక్తిఫౌజ్ బృందం ఒకటి వెంటనే వెళ్లి పాక్ సేనలను వెనుకకు తరిమి వేసింది.

—:o:—

కేరళ కాంగ్రెసు ఎం.ఎ .ఎ. కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో విలీనం

తిరువేంద్రం, జూలై 18: కేరళ కాంగ్రెసు ఎం. ఎ. ఎ. శ్రీ ఎం. కుంజకృష్ణనాడార్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో చేరారు.

సంస్థా కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ ఎం. వి. హైద్రోస్‌హాజీతో కొంతమంది సంస్థా కాంగ్రెసు సభ్యులు కాంగ్రెసు సోషలిస్టు పార్టీని విస్తరించే చేసుకున్నట్లు జూన్ 30వ తేదీన ప్రకటించారు.

తాను నాయకుడుగాను, శ్రీ హైద్రోస్ హాజీ సభ్యుడుగాను గల కాంగ్రెసు సోషలిస్టు పార్టీకి స్థానాలు ప్రత్యేకించ వలసిందని కోరుతూ శ్రీ నాడార్ సభాపతికి ఒక లేఖ వ్రాశారు.

—:o:—

హైదరాబాదు, జూలై 18 : హైదరాబాదు గ్రామీణ సర్కిల్ విద్యుత్‌బోర్డు కార్మికులు ఈ నెల 16 తర్వాత తలపెట్టిన ఒక రోజు సామూహికదీక్ష వాయిదా పడినట్లు వారి సంఘ కార్యదర్శి శ్రీ అబ్దుల్ రసూల్ ఖాన్ ప్రకటన చేశారు.

ఎండాయుతిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నప్పటి దృశ్యం. వేదికపైన జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి (పైకి ముందు నిలబడివున్నవారు) జిల్లా కలెక్టరు శ్రీ యం. వెంకటరత్నం గార్లను కూడా చూడవచ్చు.

"బంగ్లాదేశ్ పోరాటానికి మతం కారణం కాదు"

ఢిల్లీలో గల మతతత్వ వ్యతిరేక మహాసభలో వక్తల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూలై 18: బంగ్లాదేశ్ లో జరుగుతున్న పోరాటాన్ని కొన్ని మత పార్టీలు మత కలహాలుగా చిత్రీకరించ ప్రయత్నించినప్పటికీ ఆ పోరాటం మతపరమైనదికాదని నిరూపించినట్లు ఇక్కడ జరిగిన మతతత్వ వ్యతిరేక సభలో వక్తలు ఉద్ఘాటించటం జరిగింది.

ఈ సమావేశం ఉపన్యాసకులు పంజాబ్ మంత్రి శ్రీ బిర్కతులు ఖాన్ ప్రారంభోపన్యాసం చేస్తూ భారతదేశం సమస్యలపట్ల ప్రదర్శిస్తూ ఏర్పాటైన పాకిస్తాన్ అలా కాదు అయితే పాకిస్తాన్ ఏ మతం ప్రత్యేకత దేశంలో మత కలహాలు తత్ఫలితంగా ఎన్ని సంవత్సరాలు అయితే అప్పుడు పాకిస్తాన్ పరిస్థితికి ఇప్పుడు ఇక్కడ 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నదని హెచ్చరించారు.

బంగ్లాదేశ్ సమస్యకు మతపరమైన రంగులు పూయడం ఆరోపించిన పాకిస్తాన్ కేవలం పేదరికపు వలలో పడి పాక్ సైన్యాలు పాలకుల గురి అవుతున్నారు. ముస్లిములు కూడా నిర్దాక్షిణ్యంగా చంపబడుతున్నారు అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌కు మతం రంగుపూయాలనే ప్రయత్నంవల్ల పాకిస్తాన్‌కే లాభం సాటిగా పుంటుందిగాని బంగ్లాదేశ్ ప్రజలకు ఎ తమాత్రం సహాయకారిగా వుండదు అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఒక బారిష్టరు శ్రీ మనూ డీఆర్ బంగ్లాదేశ్ సమస్యకు మతంతో ఎటువంటి సంబంధం లేదు అన్నారు. అవామీలీగ్ నాయకులు తమ 6 అంశాల కార్యక్రమం ద్వారా పశ్చిమపాక్‌లోని కొందరు వ్యక్తులు స్వార్థాన్ని అంతం చేయాలని చూశారుకాని పాకిస్తాన్‌పాలకులు తమ సిరిసంపదలను విశదపరిచేందుకు యీ అభ్యర్థనలకు పాలుపడ్డారు అని ఆయన అన్నారు. ఢిల్లీ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఫరూఖీ బంగ్లాదేశ్‌లో ఏ దశలోకూడా మత ప్రాతిపదిక మీద ఆధారపడి మనలేదు అని రుజువు చేసింది అన్నారు.

నిన్న మహాసభను కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీఅహ్మద్ ప్రారంభించవలసి వున్నది కాని కారణాంతరాలచే వారు రాలేక పోయారు.

—:o:—

హైదరాబాద్— గుంటూర్ మధ్య డీలెక్స్ బస్ సర్వీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 17: హైదరాబాద్ నాగపూర్ మధ్య రాత్రిపగలు డీలెక్స్‌బస్‌సర్వీసు గత 15వ తేదీన గౌలిగూడా సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ప్రారంభమయింది. చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ ఎం. ఆర్. జాజీ ఈ సర్వీసుకు ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాద్ డివిజనల్ కంట్రోలర్ శ్రీ ఎం. మల్లన్న స్వాగతం చెప్పారు. ఈ బస్సు రాత్రి 8 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మర్నాడు మధ్యాహ్నం 12 గంటలకు నాగపూర్ చేరుకుంటుంది.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్‌లయూనియన్ నూతన కార్యవర్గం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 18: విజయవాడలో జూలై 7వ జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ వార్షిక సర్వసభ్య సమావేశంలో 1970—71 సంవత్సరానికి యూనియన్ కార్యవర్గ అధికారులు ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులు: శ్రీ బి. నాగేశ్వరరావు (హైదరాబాద్), ఉపాధ్యక్షులు: శ్రీ జి. కుటుంబరావు (గుంటూరు), (విభాగ కార్యదర్శి: శ్రీ పి. శివసుందరం (హైదరాబాద్) కార్యదర్శులు: శ్రీయుతులు డి. వి. జె. ఆర్. ఎల్. ఎస్. శర్మ (విజయవాడ), ఎ. రామకృష్ణమూర్తి (గుంటూరు), కోశాధికారి: శ్రీ బి. ఎ. వోరా (హైదరాబాద్).

కార్యవర్గంలో యీ దిగువ సభ్యులు వున్నారు: శ్రీయుతులు బి. వెంకటరావు (విజయవాడ), ఎం. పి. సారథి (విజయవాడ), వి. ఆర్. రామ్మోహన్‌రెడ్డి (విజయవాడ), ఎ. ప్రభాకరరావు (హైదరాబాద్) వై. శేఖర్ (హైదరాబాద్), జి. కుటుంబరావు (గుంటూరు), డి.వి.సి. ప్రభాకరరావు (విజయవాడ) టి. బాలాజీరావు (నరసారావుపేట), జాస్తి సుబ్బారావు (విజయవాడ), పి.వి. వి. గోపాలస్వామి (తెనాలి).

—:o:—

హైదరాబాద్‌లో వరద బాధితుల సహాయక సంఘం

హైదరాబాద్, జూలై 18: ప్రజలనుండి విరాళాలు వసూలుచేయడానికి హైదరాబాద్‌వరద బాధితుల సహాయక సంఘాన్ని జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా ఏర్పాటు చేశారు. వరదలు వచ్చినప్పుడు ఈ సహాయక సంఘంవారు ఎలా సహాయం చేయవలసింది సలహా యిస్తారు.

అధికార అనధికారులు ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు. పబ్లిక్‌హెల్త్ చీఫ్ ఇంజనీరు, పోలీసు కమిషనర్‌లు కూడా సభ్యులు.

పరిషత్ అధ్యక్షుడు శ్రీ భూజతెడ్డి శ్రీ ఎర్రం సత్యనారాయణ, సయ్యద్ మహమ్మద్ అలీ, ఎస్. యాదగిరి, శ్రీ ఎం. ఎ. బషీర్, శ్రీ అప్పం విశ్వనాథరావు, శ్రీ అలిగె రాజస్వామి, శ్రీమతి సరోజిని పుల్లారెడ్డిలు ఈ సంఘంలో సభ్యులుగా ఉన్నారు.

—:o:—

ఫిరోజ్‌పూర్, జూలై 18: పశ్చిమపాకిస్తాన్‌లోని సియాల్‌కోట్ నుంచి సుమారు 40 హిందూ కుటుంబాలు హుస్సేన్‌వాలా సరిహద్దు మీదుగా మొన్న భారత్‌లో ప్రవేశించాయి.

నగర్‌వాలా అప్పీలుపై సెషన్స్ జడ్జీ తీర్పు వాయిదా

స్టేట్‌బ్యాంకు నుంచి రు. 60 లక్షల చోరీ కేసు

న్యూఢిల్లీ, జూలై 18: ఢిల్లీ స్టేట్‌బ్యాంకు నుంచి 60లక్షల రూపాయలు అపహరించుకుపోయి పట్టుబడి మేజిస్ట్రేటు కోర్టులో శిక్ష విధించబడిన ఆర్. ఎస్. నగర్‌వాలా తరఫివాలు పెట్టుకున్న అప్పీలుపై సెషన్సుకోర్టు జడ్జీ నిన్న విచారణ పూర్తి చేసి తీర్పు వాయిదా వేశారు.

సెషన్స్ జడ్జి శ్రీ ఆర్. ఎస్. అగర్‌వాలా తమ తీర్పును జూలై 21 న ప్రకటించగలమని కూడా చెప్పారు.

ఇంతకు క్రితం ముద్దాయి తరఫున న్యాయవాది వేసిన వాదానికి సమాధానం చెప్పుతూ పాకిస్థాన్ న్యాయవాది శ్రీ కె. ఎల్. అరోరా మేజిస్ట్రేటు తమ తీర్పు రాయడానికి నిందితుని వాంగ్మూలంఆధారంగా తీసుకున్నారు. గనుక ముద్దాయి ముద్దాయి పెట్టుకున్న అప్పీలు కేసుకు శిక్ష వేసిన కాలానికి పరిమితికి సూత్రం వర్తిస్తుంది అని అన్నారు.

ఇక నేరస్తుని పై ఆరోపణలు పోలీసు వారికి అనగా తొలి సమాచారం అందిన వాగ్మూలాలు, నిందితునిచే నేరం ఒప్పుకోలు పత్రాలు, చోరీ అయిన సొమ్ములు దొరికిన పట్టు చూపే పత్రాలు మున్నగువాటి ఆధారంగా మేజిస్ట్రేటు కోర్టు ఏదుటపు తలబిడ్డాయి అని, గూడ ఆరోపణ పత్రం దాఖలు చేయటంలో పైవారు ప్రధాన కాషియరులు యిచ్చిన వాంగ్మూలాలు పైకంతో గల రెండు పెట్టెలు కొరికిపోవటం మున్నగు అంశాలు ఆధారంగా తీసుకోబడినాయి అని వివరించారు.

ఈ ముద్దాయి శ్రీ నగర్‌వాలాను శిక్షించటంలో మజిస్ట్రేటు 1956 నుంచి సంప్రదాయంగా అనుసరించే విధానాన్ని అవలంబించారు.

కోర్టుకు పోలీసు నివేదికలను తీసుకుని ఆరోపణ పత్రాలు తయారు చేసే అధికారం వున్నది. ఈ విషయం అక్రమంగా ఏమీ జరుగలేదు అని ఆయన పేర్కొన్నారు.

శ్రీ నగర్‌వాలా మేజిస్ట్రేటు ముందు తమంతట తాముగా ఎవరి బలవంతంలేకుండానే వాంగ్మూలం యిచ్చారని కూడ శ్రీ అరోరా వివరించారు.

—:o:—

మద్రాసులో టెలివిజన్ కేంద్రం

కోయంబత్తూరు, జూలై 18: ప్రస్తుత కార్యక్రమాన్ని అనుసరించి 1973—74 నాటికి మద్రాసులో టెలివిజన్ కేంద్రం ఏర్పాటు కాగలదని కేంద్ర రేడియో, సమాచారశాఖ సహాయ మంత్రి శ్రీమతి నందినీ శతపథి తెల్పారు.

అల్లెప్పీ రేడియో సంఘం నందినీ శతపథిచే ప్రారంభం

అల్లెప్పీ, జూలై 18: రేడియో నెట్టు నిన్నటి సోమవారం అతిముఖ్యమైన ప్రచారసాధనం. ప్రజలు రేడియో ద్వారా కేవలం వినోదం కోసమే గాక వార్తల సమాచారం, పజ్జనుల కోసం కూడా ఎదురు చూస్తారని కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రి శ్రీమతి నందినీ శతపథి నిన్న ఇక్కడ 100 కిలోవాట్ శక్తిగల తరంగ రేడియో సెంట్రల్ ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఈ ట్రాన్స్‌మిటర్ దక్షిణ భారతదేశంలో కెల్లా పెద్దది.

గత 5 సంవత్సరాలలో దేశంలో రేడియో సెట్ల సంఖ్య రెట్టింపు అయింది. 1970 అంతానికి దేశంలో కోటి 17 లక్షల రేడియో సెట్లున్నాయి అని ఆమె చెప్పారు.

—:o:—

1972 జూలైలో ఉస్మానియా ప్రత్యేక పి. యు. సి. పరీక్ష

హైదరాబాదు, జూలై 18 : 1972 జూలైలో ప్రత్యేక పి. యు. సి. పరీక్ష జరుపుతానని ఉస్మానియా మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయిన వారు దానికి హాజరు కావచ్చునని ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యక్షుడు డాక్టర్ రావాడ సత్యనారాయణ తమను కలుసుకున్న ప్రతినిధి వర్గానికి చెప్పినట్లు తెలుస్తున్నది. ఆ పి. యు. సి. పరీక్షలలో ఉత్తీర్ణులయే విద్యార్థులకు 1972 సెప్టెంబరులో డిగ్రీ తరగతులలోకు ప్రీఫిషనల్ కోర్సులోకు జేర్చుకుంటారు.

శ్రీ మహమ్మద్ అలీ ఉద్దీన్ అహమ్మద్, శ్రీ ఎల్. అబ్దుల్ సలేంజార్ శ్రీ భరత్‌రెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థి ప్రతినిధి వర్గం నేడు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుని కలుసుకున్నారు. 1972 మేలో ప్రత్యేక పి. యు. సి. పరీక్ష జరుపవలసిందిగా కోరారు.

—:o:—

కొచ్చిన్, జూలై 18 : సుగంధ ద్రవ్యాల విని యోగం మీద యూలురులు, లవంగాల ఎగుమతుల సంఘంవారు చిన్న వార్తా చిత్రాన్ని తీయించారు. 16 నిముషాలు చూసేదానికి పిల్లవ ఈ డాక్యుమెంటరీ దేశమంతటా చూపుతారు.

ఆకాశవాణి

మంగళవారం, జూలై 20

హైదరాబాద్-ఎ

405.4 మీటర్లు

విశాఖపట్నం 322.6 మీటర్లు
కడప 333.3 మీటర్లు
సా. 5.30 నుండి రా. 10.35 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.50 పద్మపూజ 7.15 పాటల సావిత్రిదేవి 7.30 చిత్ర సీమ 8.30 విజయవాడ వలె.
మ: 11.45 ఉన్నతపాఠశాలకు 12.00 చిత్రసీమ 12.30 వరాకుల కార్యక్రమము 1.00 మనితావాణి 1.40 చిత్రసీమ 2.00 లలితసంగీతం
సా:—5.30 అజిజార్‌రహమాన్ 5.55 ప్రసారనిషేధాలు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 వ్యవసాయం 7.30 పాటల సావిత్రిదేవి 8.00 పరిశోధనపత్రం 8.45 మీరుకోరినపాటలు 9.15 ఎస్. పినాకపాణి 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

217.4 మీటర్లు

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత్ 6.40 వేణువు 7.15 యువవాణి
మ:— 2.00 అజిజార్‌రహమాన్ 2.20 అజిజార్‌రహమాన్.
రా:— 5.30 హిందూస్థానీ సంగీతం 8.15 ప్రవచనం 8.30 సుగంధసంగీత్ 9.00 ఫిల్మీ గానే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీటర్లు

విశాఖపట్నం 322.6 మీటర్లు
ఉ:—6.00 నుండి 9.00 వరకు
మ:—11.45 నుండి 2.30 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాటలు 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీతశిక్షణ 8.30 సయోజిత్
మ:—11.45 ఉన్నత పాఠశాలకు 12.05 చిత్రతరంగిణి 12.30 రాగిణుల కార్యక్రమము 1.00 మనితావాణి 1.40 పనిపాటలు
సా:—5.30 పయోజిత్ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 పల్లెటూరి 7.15 పంచదీపాలు 7.45 యువతి 9.15 సంగీతకచేరి 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీటర్లు

ఉ:—6.00 వందేమాతరం 7.00 సంగీత మృతం 7.30 గాత్రం 8.45 చిత్రగానం 9.15 మెల్లన్నై.
మ:—11.40 ఉన్నతపాఠశాలకు 12.00 వీణ 1.30 చిత్రగానం 1.40 వాద్యగాన్ 2.10 వాద్యసంగీతం 2.30 గాత్రం 3.14 వాద్యసంగీతం.
సా:—5.00 గాత్రం 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.15 పామాల్ 9.15 గాత్రం 10.35 వీణ 11.00 జనగణమన.

ఎస్. జి. బోలు మినహాయింపు :

బంగ్లా బేతాళుడు పర్యంతరీ... విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 18: మే నెలలో సంభవించిన అగ్నిప్రమాదాలు అగ్ని 1న రేపు చెల్లించబడేబాకీ నుంచి మినహాయించి ఎస్. జి. బోలు వ్యాపారస్థుడు శ్రీ ఎస్. వెంచ్చ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గుమ్మి సందర్భంగా ఎస్. జి. బోలు ఎదుర్కొన్న పరిస్థితిని గూర్చి శ్రీ వెంచ్చ వివరిస్తూ, దాదా మంది ఎస్. జి. బోలు వారు తీసుకున్న వివిధ రకాల అప్పులను మినహాయింపులు పోగా జూలై 1న తీసుకున్న మొత్తం చాలా స్వల్పమని, ఏప్రిల్ 7 నుంచి ఎస్. జి. బోలు ఆర్థికంగా ఇబ్బందులకు లోనయారని, ఇటువంటి సమయంలో మే, జూలైలలో సంభవించిన అగ్నిప్రమాదాలు 1న చెల్లించబడే బాకీల నుంచి మినహాయింపులు చేసినట్లయితే వారి ఆర్థిక స్థితి గతులు చాలా దుర్భరంగా తయారవుతాయని అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలలో ఎస్. జి. బోలు ఎక్కువగా పాల్గొంటున్నందున వారిపై పడిన ఆర్థిక ఒత్తిడులవలన అభివృద్ధి కార్యక్రమాలకు కూడ విఘాతం కలుగవచ్చునని ఆయన పేర్కొన్నారు.

—:o:—

హైకోర్టు వార్డులో పాదయాత్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18 : నగర యువజన కాంగ్రెసు ఆధ్వర్యంలో మురికివాడలలో నివసించే వారి కష్టనష్టాలను తెలుసుకోవడానికి పాదయాత్ర జరిపారు.

హైకోర్టు వార్డులో పాదయాత్రప్రారంభమైంది. మునిసిపల్ పరిపాలన శాఖామంత్రి శ్రీ ఎస్. చెంచురామనాయుడు, పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పి. నరసారెడ్డి, నగర యువజన కాంగ్రెసు కన్వీనర్ శ్రీ ఆర్. బాబేకర్‌యూసఫ్, అనేక మంది మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు పాదయాత్రలో పాల్గొన్నారు.

పటేల్ మార్కెట్ వద్ద పడగొట్టిన మూత్రశాలల్లో కలుగుతున్న అసౌకర్యాన్ని ఆ ప్రాంతవాసులు వివరించారు. శ్రీ ఆర్. సత్యప్రకాశ్ నాయకత్వాన మంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు.

పారిశుద్ధ్య సమస్యల కోసం ఉత్తర్వులు చేస్తామని మంత్రి వాగ్దానం చేశారు.

ఆ ప్రాంతవాసుల చిక్కులను పరిష్కరించడానికి ఎ. పి. సి. సి. సహకరిస్తుందని శ్రీ పి. నరసారెడ్డి చెప్పారు.

శ్రీ కేసర్‌మల్ వందన సమర్పణ చేశారు.

RAJASTHAN STATE LOTTERIES

లాటరీ తేది 16—7—1971
బహుమతి 5,000 రూపాయలు
నెం. D—057513
రు. 1000 రూపాయలు పొందిన 4 నెంబర్లు
E-274564 A-383221
B-100604 C-431441
ఇతర సీరీస్‌లో గల పై నెంబర్లకు ఒక్కొక్కటి రు. 50 వంతున 20 కన్సోలేషన్ బహుమతులు
డైరెక్టర్, స్టేట్ లాటరీస్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

మీ కుటుంబము పట్ల మీకు గల ప్రేమకు ఒక మహత్తరమైన నిదర్శనం. ఏసిసి సిమెంటుతో కట్టిన గృహం. అనుదినం భద్రత, ఆదరం, సౌఖ్యం అందిస్తూ తరతరాలుగా నిలిచి ఉంటుంది. ఇప్పుడే ఆలోచించండి. ఎప్పుడో ఒకప్పుడు వారు మీకు ధన్యవాదాలు చెప్పుతుంటారు.

మీ సిమెంటు అవసరాలకు దగ్గరలో ఉన్న ఏసిసి సిమెంట్ స్టాకిస్టుతో గాని లేక ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రహమత్ బిల్డింగ్, 66ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదుతో గాని సంప్రదించండి.

ది కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రహమత్ బిల్డింగ్, 66ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు నుంచి ఉచిత సాంకేతిక సహాయం లభిస్తుంది.

ACC రైతు మిత్రులు

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

మూలధనంకలు
సమర్థమైన
పొదుపుతో
పరిపూర్ణ సాధించండి
స్వతంత్రత
అవసరం మరలు !

ఘనమైన వారసత్వం



మీరు సైకిలుత్రొక్కి పనికి పోయి వచ్చేందుకు మీరు 100 గ్రాముల గ్లూకోస్ కోల్పోతారు!

మీరు కోల్పోయే శక్తిని గ్లూకోస్-డి భర్తీ చేస్తుంది

పని సమయాల్లోనే గాక ఇతర వేళల కూడా మీరు చాలా శ్రమించ వలసి ఉంటుంది. ఈ అదనపు శ్రమ కోసం అదనపు శక్తి కావాలి.

గ్లూకోస్-డి మీకు అదనపు శక్తి నిస్తుంది. ఇది పీల్చదగినది, రుచి కలది.

మీరు అలసిన చెందినప్పుడు కాఫీలోగాని లేక యథాతథంగా నైనా చెంచాల గ్లూకోస్-డి తీసుకోండి. వెంటనే నూతన శక్తి పొందగలరు.

విటమిన్ డి సోడియం ఫాస్ఫేట్ కాల్షియం మరియు గ్లైసెరోఫాస్ఫేట్‌తో శక్తివంతం చేయబడింది

గ్లూకోస్-డి® తక్షణ శక్తి కోసం

GCP/GB/24 (a)

పారిశ్రామిక సంబంధాల బిల్లుపై తీవ్ర విమర్శలు

ట్రేడ్ యూనియన్ నాయకుల ప్రకటనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 18: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల బిల్లును ధ్వజమెత్తాయి పలువురు ఆమోదించ జేయటం జరిగితే కేంద్రకార్మిక మంత్రిత్వశాఖ విధి కార్మిక సంఘాలతో సంప్రదించకుండా ప్రయోజనంలేదని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నితీష్‌లాంబా నిన్న కేంద్రకార్మిక మంత్రి శ్రీ ఖాదిల్కర్‌కు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

కార్మిక వ్యవహారాలకు సంబంధించిన గల యీ బిల్లును రాష్ట్రపతిచేత ఆమోదించకుండా చేయాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక మంత్రి సంజీవరెడ్డి శాసనసభ వచ్చే సమావేశంలో ప్రవేశ పెట్టకుండా నిరోధించవలసిందని కేంద్ర కార్మిక, పునరావాస శాఖ సహాయ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్‌ను ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజ బహదూర్ గౌడ్ కోరారు.

శ్రీ ఖాదిల్కర్‌కు యిటీవల ఆయన ఒక లేఖ వ్రాస్తూ ఆ బిల్లును పూర్తిగా ఉపసంహరించి వేయాలని విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామిక సంబంధాల కమిషన్, కార్మిక సంఘాల అన్యాయపు పద్ధతులు, సంఘాల గుర్తింపు విషయంలో అనుసరించే పక్షపాతం గురించి జాతీయ కార్మిక కమిషన్ చేసిన సిఫార్సులలో ముఖ్యమైన వాటిని ఎ. ఐ. టి. యు. సి., సి. ఐ. టి. యు., హెచ్. ఎం. ఎస్., హెచ్. ఎం. పి., యు. ఎన్. టి. యు. సి.లో ఒకవర్గం వ్యతిరేకిస్తున్నారని డాక్టర్ గౌడ్ తమ లేఖలో పేర్కొన్నారు.

—:o:—

తెలంగాణా రాష్ట్ర సాధనకు పోరాటం

కొనసాగింపుటకు వరంగల్లు జిల్లా ప్రజాసమితి తీర్మానం

వరంగల్లు, జులై 18: తెలంగాణాలు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తి సాధింపులకు పోరాటాన్ని కొనసాగించాలని తెలంగాణా ప్రజాసమితి వరంగల్లు జిల్లా శాఖ తీర్మానించింది. ప్రజాసమితి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. కనకయ్య ఆ తీర్మాన పాటించనిచో ఆంధ్రపత్రికకు అందజేస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రాకకు నిరసన తెల్పుటకు, ప్రజాసమితి వరంగల్లు బంద్ జరపాలని, ప్రదర్శనలు జరపాలని పిలుపునిచ్చినదని తెలియజేశారు.

ఇచ్చేళ ఆనగా 17 న తేదీన ఒక బహిరంగ సభ జరుగుతుందని కూడా అందులో నిర్ణయించినట్లు తెలియజేశారు.

ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకొని లోగడ నిర్ణయించిన అన్ని కార్యక్రమాలను రద్దు చేయుటకు తాము నిర్ణయించిందు కాంగ్రెసు తుదిపూర్ కార్యక్రమం ఏదీ వుండదని ముఖ్యమంత్రికి జిల్లా సిటీ కాంగ్రెసు నాయకులు ముఖ్యమంత్రికితంతిద్వారా తెలియజేశారు.

(స్వ.వి.)

—:o:—

కర్నూలు సమీప గామంలో దొమ్మీ: ఇరువురు మృతి

కర్నూలు, జులై 18: ఇక్కడకు 10 కిలోమీటర్ల దూరంలో గల లక్ష్మీపేటూరు గ్రామంలో మొన్న ఇరువర్గాల వారు మారణాయుధాలతో సంఘర్షణకు దిగిన సందర్భంగా అన్నదమ్ములైన యిద్దరు వ్యక్తులు బలిపోయారు. వారి ఆడతోబుట్టువు తీవ్రంగా గాయాలైనవి. ఆమె పరిస్థితి విషమంగా వున్నట్లు తెలుస్తోంది.

ఒక పొలంలో బండ్ల దోవగురించిన తగాదా కారణంగా యీ సంఘర్షణ జరిగినట్టు.

సమ్మెలో పాల్గొనక పోయినా జీతాలు రాని ఉపాధ్యాయులు

గుడివాడ, జూలై 18: గుడివాడ మండలంలోని ఎనిమిదిమంది ఉపాధ్యాయులు కాటేపూడి, కాటేపూడి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గతఏప్రిల్ 12వ తేదీ నుండి జరిగిన సమ్మెలో పాల్గొనకపోయినా ఏప్రిల్, మే, జూన్ నెలల జీతములు యివ్వటకు అవరోధము కల్పిస్తున్నారని ఉపాధ్యాయులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి పత్రం పంపారు.

తాము ఉపాధ్యాయులు ఏప్రిల్ 12వ తేదీ నుండి సమ్మెలు జరిపే అఖిల రోజు ఎరక్షణ చేశామని లబ్ధిదారికి మూడు నెలల ఏప్రిల్, మే, జూన్ నెలల జీతములు ఇవ్వటలో అవరోధం కల్పిస్తున్నారని పూర్తిగా సమ్మెచేసిన ఉపాధ్యాయులకు ఏప్రిల్ నెల 11 రోజుల జీతము, జూన్‌నెల 24 రోజుల జీతము అది గాక ఒక నెల జీతము అప్పుగా ఇవ్వియున్నారు. కాని సమ్మెలో పాల్గొనక పూర్తిగా పని చేసిన ఉపాధ్యాయులకు ఏ విధమైన జీతములు యివ్వక ప్రభుత్వం వారి నుండే ఎట్టి ఉత్తర్వులు లేని సమితి అధికారులు చెబుతున్నారని అ విజ్ఞాపనపత్రంలో తెలియ జేశారు.

—:o:—

రైల్వే కార్మికుల ఆందోళన ఉద్యమం

భారతీయ రైల్వే వర్కర్స్ సంఘ ఆధ్వర్యాన నిర్ణయం

విజయవాడ, జులై 18: భారతీయ వర్కర్స్ సంఘం (భారతీయ రైల్వే కార్మికుల సమాఖ్య) ఆదేశానుసారము తాత్కాలిక వ్యాపారు కోరికలను సాధించుకోవటం కోసం రైల్వే పనివారు జులై, ఆగస్టు నెలలలో దక్షిణ మధ్యరైల్వేలోని రైల్వేపనివారంతా ఆందోళన చేస్తారు. ఈ ఆందోళనను ముమ్మరం ఇంకా తీవ్రతరం చేస్తారు. తాత్కాలిక సహాయాన్ని 75 రూపాయలకు పెంచాలని కరువుభత్యం కూడా, త్వరలో వ్యాయమూర్తి శ్రీ గజేంద్రగడ్కర్ చేసిన సూచనల ప్రకారం నిర్ణయించాలని వారు కోరుతున్నారు. అన్ని తరగతి ఉద్యోగులలోను 10 శాతం వరకు పెంచాలని ఈ చార్టర్ డిమాండ్లలో పేర్కొనబడిందన్నారు. కంప్యూటర్ల వినియోగం వల్ల నిబ్బందిని తగ్గించకుండా అరికట్టాలని పోస్టులు భర్తీ చేయకుండా స్వాధీనపరచినవి వెంటనే భర్తీ చేయాలని వారు కోరారు.

ఇతర జేశాలలోనేకాక పంజాబు మరి కొన్ని రాష్ట్రాలలో వారానికి 5 రోజులు మాత్రమే పని రోజులని శనివారం, ఆదివారం సెలవు రోజులని, పని రోజులలో కూడా వారానికి -35 లేక 40 గంటల కన్నా మించి పని ఉండకూడదు అని వారు సూచించారు.

ఒక సంవత్సరం సర్వీసు కాగానే ఒక ఉద్యోగి ఉద్యోగాన్ని స్థిరం చేయాలని రైల్వేలో కంట్రాక్టు లేబరు, క్యాజువల్ లేబరు వెంటనే రద్దు చేయాలని వారు సూచించారు.

ముందు సంతవాల సేకరణ గేట్లవద్ద మీటింగులు, ప్రదర్శనలు, పూర్తిగేరుపులు జరుగుతాయి.

—:o:—

అంతర్ రాష్ట్ర దొంగరవాణాదారు అరెస్టు

1 లక్ష విలువచేసే బంగారం బిస్కెట్ల స్వాధీనం: హనుమకొండ పోలీసుల చర్య

వరంగల్లు, జులై 18: ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర సరిహద్దులోను చాందాజిల్లా సిరిపంచ్రగ్రామానికి చెందిన సిహెచ్. సత్యనారాయణ అనే ఒక దొంగ రవాణాదారుని, హనుమకొండ పోలీసులు 15 రాత్రి హనుమకొండలోని శ్రీనివాస లాడ్జీలో అరెస్టుచేసి, ఆయనవద్దనుంచి విదేశీ గుర్తులు (సిస్విజ్‌బ్యాంక్ కార్పొరేషన్ గుర్తులు) గల ఒక్కొక్కటి 10 తులాలబరువు వున్న 41 బంగారం బిస్కట్లను స్వాధీనం చేసుకొన్నామని, అని వరంగల్లు జిల్లా డి. ఐ.జి, శ్రీ ఎం. ఇ. రెడ్డి విలేకరులకు నిన్న తెలియ చేశారు.

వాటి విలువ రు. 1 లక్ష పైగావుంటుందని తెలుస్తున్నది. అరెస్టు అయిన వ్యక్తిపుంచి రు. 1129 లను కూడా, పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తిని కస్టమ్స్ అధికారులకు అందజేయటం జరిగింది.

మహబూబ్‌బాద్‌తాలూకాలోని చిన్నముప్పారం గ్రామంనివారు నారాయణపూరంలో ఈ నెల 11 న జరిగిన దొమ్మి, ఇరువురి హత్య సందర్భంగా, మహబూబాబాద్ పోలీసులు 21 మందిని అరెస్టు చేశారని డి. ఐ.డి. విలేకరులకు తెలియ చేశారు. (స్వ.వి.)

—:o:—

మల్లాడి సత్యలింగం నాయకర్ ధర్మసంస్థలు

కాకినాడ, జులై 18: మల్లాడి సత్యలింగం నాయకర్ ధర్మ సంస్థలను ధర్మాదాయసంస్థల ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ కె. సత్యనారాయణమూర్తి మంగళవారం ధర్మకర్త శ్రీ ఎం. ఎస్. నాయకర్‌మండి స్వాధీనపరచుకున్నారు. ఒక సమితం, ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల కొన్ని దేవాలయాలను ఈ ధర్మ సంస్థవారు నిర్వహిస్తున్నారు. (స్వ. వి.)

సంక్షేమశాఖా మంత్రి శ్రీమతి రోదమిశ్రా, నుతేసింగ్ పరిశ్రాని, ప్రముఖులు హరిజన కుటుంబాలకు గృహనిర్మాణ నిధిగాను వసూలు చేసిన రూపాయలు ఐదువాగ్దానాలను స్వీకరిస్తున్న దృశ్యం.

వాగిరెడ్డి కేసు:

తూర్పు గోదావరి జిల్లాలో భూముల ఆక్రమణ

—సాక్షుల కథనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18: తూర్పు గోదావరి జిల్లా తెలెపర నేలకోట గ్రామాలలో విప్లవ కమ్యూనిస్టు పార్టీకి చెందిన గిరిజనులు శ్రీ వి. సీతారామిరెడ్డి, శ్రీ పి. సీతారామిరెడ్డి ఆధ్వర్యం కింద సదరు భూములనుఆక్రమించుకున్నారని నిన్న శ్రీ నాగిరెడ్డి మరి 46 గురిపై కుట్రకేసు విచారిస్తున్న అదనపు సెషన్సు న్యాయమూర్తి శ్రీ కె. వెంకటరమణ ముందు పై గ్రామాలకు చెందిన అయిదు గురు సాక్షులు తమ సాక్ష్యంలో చెప్పారు.

సాక్షులను ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీ విశ్వేశ్వరరెడ్డి పరీక్ష చేశారు. ముద్దాయిల తరఫున న్యాయవాది శ్రీ ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు, ముద్దాయిలు శ్రీయుతులు నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు క్రాసు పరీక్ష చేశారు.

మొన్నసాక్ష్యంచెప్పిన గ్రామ పట్వారీలు శ్రీయుతులు పి. లచ్చన్న, ఎం. నరసింహ. మూర్తి, ఎం. బ్రహ్మానందంనేలకోటకు చెందిన శ్రీ కవి రామచంద్రమూర్తి, కె. సత్యనారాయణ దాదాపు ఒకేరకమైన సాక్ష్యాన్ని చెప్పారు.

తమ ప్రధానపరీక్షలో సాక్షులు తమభూములను దాదాపుగా నాలుగువందలమంది గిరిజనులు ఆ భూములన్నీ తమకు చెందినవని, పట్టాదారులకు వాటిపై హక్కులేదని ఆక్రమించుకున్నారని వారు విప్లవ కమ్యూనిస్టు పార్టీ నినాదాలు చేస్తూ సాయుధులయినందున వారిని పట్టాదారుల అడ్డగించలేకపోయారనిఅన్నారు.

ముద్దాయిల న్యాయవాది జరిపిన క్రాసు పరీక్షలో సాక్షులందరు తాము పోలీసులకు యిచ్చిన రిపోర్టులో గానీ, సి. ఐ. డి. లకుగానీ గిరిజనుల నినాదాల గురించి వారి సమావేశాల గురించి ఏమీ చెప్పలేదన్నారు.

తరువాత న్యాయమూర్తి శ్రీ వెంకటస్వామి నాయుడు శ్రీ ఎస్. వి. కృష్ణయ్య, శ్రీ ఎ. వెంకటేశ్వరరావు తరఫున పెట్టుకున్న జాబితా దరఖాస్తులు కొట్టివేస్తూ తీర్పు ప్రకటించారు.

అంతటితో కోర్టు శనివారం ఉదయం 11 గంటలకు వాయిదా పడింది.

తెలెపర గ్రామస్థుల సాక్ష్యం

పనకు వచ్చినభూములను శ్రీ తరిమెల నాగిరెడ్డి పార్టీకిచెందిన విప్లవ కమ్యూనిస్టులు తెలెపర గ్రామములో కోసుకు పోయారని, తూర్పు గోదావరిజిల్లా తెలెపర గ్రామానికి చెందిన ఆరుగురుసాక్షులు, కొండమొదలు గ్రామానికి చెందిన ఒక సాక్షి తమ సాక్ష్యములో చెప్పారు.

సాక్షులను ప్రాసిక్యూషన్ తరఫున న్యాయవాది శ్రీ విశ్వేశ్వరరెడ్డి, ముద్దాయిల తరఫున శ్రీ ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు పరీక్ష చేశారు.

విప్లవ సాక్ష్యము చెప్పిన శ్రీయుతులు పి. నిరపాత్రుడు, వి. చిట్టిబాబు, డి. వెంకటరమణ, ఎమ్. శివయ్యపాత్రుడు, పి. శివయ్య పాత్రుడు, పి. నిరపాత్రుడు, శ్రీమతి పి. చిన్న అమ్మన్న ముద్దాయి శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు క్రాస్ పరీక్ష జరుపగా తాను వడ్డీ వ్యాపారము చేయునని, ఎవరిని బందబూతులు తిట్టనని అన్నారు.

మూడవసాక్షి శ్రీ ఎ. చిట్టిబాబు, ముద్దాయిల న్యాయవాది క్రాస్ పరీక్షలో సింహాద్రి సుబ్బారెడ్డిని, పోలీసులు అరెస్టుచేసి తన గ్రామము తీసుకు వచ్చారని, పోలీసులకు ఇచ్చిన రిపోర్టులో తాను గిరిజన నినాదాలు సమావేశాల గురించి చెప్పలేదని, అన్నారు. శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు కూడ ఈసాక్షిని క్రాస్ పరీక్ష చేశారు.

నాల్గవ సాక్షి శ్రీ డి. వెంకటరమణ ముద్దాయిల న్యాయవాది జరిపిన క్రాస్ పరీక్షలో, శ్రీ సుబ్బారెడ్డిని అరెస్టు చేసి, తమ గ్రామములోనుకుపచ్చినట్లు పోలీసులకు ఇచ్చిన రిపోర్టులో గిరిజన సమావేశాలు నినాదాలు గురించి తెలియజేయలేదని అన్నారు. ఐదవ సాక్షి శ్రీ ఎమ్. శివయ్య పాత్రుడు న్యాయవాది జరిపిన క్రాస్ పరీక్షలో తాను గిరిజన సమావేశాలు, నినాదాలు గురించి పోలీసులకు ఇచ్చిన రిపోర్టులో చెప్పలేదన్నారు.

ఆరవసాక్షి శ్రీ పి. శివయ్య పాత్రుడు న్యాయవాది జరిపిన క్రాస్ పరీక్షలో, తాను ఆ గ్రామము పట్టి చేతులలో వచ్చానని, ఇపుడు తనకు పండ ఎకరాల భూమి ఉన్నదని, ఒకగిరిజనుడు శ్రీ రంగరాజువద్ద అతని పెళ్లి నిమిత్తమై రు. 50 లకు నాలుగు ఎకరాల భూమికొనుగోలుచేసుకొని తిరిగి అతనికి ఇచ్చివేశారని అన్నారు. శ్రీ తరిమెల నాగిరెడ్డి జరిపిన క్రాస్ పరీక్షలో తాను చాకచక్యముగావాదాల భూమి సంపాదించానని, తన అత్తారికి నుగదిక్కు లేనందున ఆ భూములు తనవి నైనాయని, శ్రీ గంగరాజు కుటుంబ సభ్యులు తనమీద పెట్టిన మాట నిజముకాదని, తాను దుర్మార్గుడు కాదని అన్నారు.

ఏడవసాక్షి శ్రీ పి. నిరపాత్రుడుని ముద్దాయిల న్యాయవాది క్రాస్ పరీక్ష చేశారు.

—:o:—

సిండికేట్ బ్యాంకు రైతు రక్షణ పథకం

హైదరాబాద్, జులై 18: బ్యాంకులు జాతీయం చేయబడిన రెండవవార్షికోత్సవ సందర్భంగా జులై 19 న లేదీ జాతీయంచేయబడిన బ్యాంకులలో ఒకటైనసిండికేట్‌బ్యాంకు రైతులకు ప్రత్యేకపథకాలు రక్షణ సిబిటిప్ పథకాన్ని ప్రవేశపెడుతున్నారు.

ప్రకృతి విపత్తులకు లోనయి పంటలు నాశనమైనపుడు వ్యవసాయదారులకు చెల్లించబడుతుంది. మిత్ర పరిశ్రామికులకు రక్షణ కల్పించే దీయంలో ఈ పథకం సంకల్పించబడింది.

గత ఆరు మాసాలుగా బ్యాంకింగ్ రంగ వారి దివాలిత్తులు, కొట్టివేసి మొత్తాన్ని ఈ పథకం కింద వారికి అప్పులుగా సంబంధిత చేస్తారు. మార్చేళ్లలో ఈ అప్పుగా ఇచ్చిన మొత్తాన్ని తిరిగివచ్చు.

సికింద్రాబాదులో రైల్వేయార్డుల అభివృద్ధి

జనరల్ మేనేజర్ శీఘ్రాస్ లీ నిర్ణయం

హైదరాబాద్, జూలై 18: హైదరాబాదులో రైల్వేకట్టడాలు, అన్ని రైలు విస్తరించి నిర్మించడం జరిగిందని, ప్రస్తుతం కల ప్రదేశంలో సౌకర్యాలు విస్తరించేయుటకు అవకాశం లేదని, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఘాయస్‌లీ అన్నారు.

వాణిజ్యప్రముఖులు, పారిశ్రామికవేత్తల సమావేశంలో శ్రీ లీ మాట్లాడుతూ, అవసరాలు పరిశీలించి సభవిస్తృతంగా ఒక బృహత్తర ప్రణాళిక రూపొందిస్తే చేయుటకు ఒక సర్వేబృందాన్ని నియమించామని, దానిఫలితంగా 3 కోట్ల ఒక లక్ష పనులకు పథకాలు రూపొందించడం జరిగిందని, రెండు దపాలుగా పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.

నిధులు లభ్యమవడాన్నిబట్టి మొదటి దశ 1975—76 నాటికి పూర్తి అవుతుందన్నారు.

తలపెట్టబడిన పనులలో సికింద్రాబాదులో గుడ్సుషెడ్ల విస్తరణ, హైదరాబాదు సంచేగుడ్స్ షెడ్ సౌకర్యాలు, హైదరాబాదుకు తరలించడం హైదరాబాదు కోచింగ్ సౌకర్యాల అభివృద్ధి చేయుట, సికింద్రాబాదు యార్డు అభివృద్ధి చేయుట ప్రధానమైనవన్నారు.

సికింద్రాబాదు హాల్టేస్‌సాగర్ జంక్షన్ [illegible] డబుల్‌లైను వేయుట, సికింద్రాబాదు కాచిగూడ మధ్య ఆటోమేటిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం, పనులు మంజూరు అయినవని 1972 మార్చి నాటికి పూర్తి అవుతాయని భావిస్తున్నట్లు శ్రీ లీ చెప్పారు.

—:o:—

రిజిస్టర్డ్ పార్టీల సమైక్యత సాధ్యమే

శ్రీ ఈశ్వరీబాయ్ ఆశాభావం

హైదరాబాదు, జులై 18: రిపబ్లికన్‌పార్టీ వర్గాలమధ్య సమైక్యతా సమస్యను గూర్చి అఖిల భారత రిపబ్లికన్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు శాసన సభ సభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయ్, ఏర్పాటుచేశారు.

రాష్ట్రపతి పాలనను నిర్మూలించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుంటే పార్టీ కృషిచేస్తుందనిఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సాధ్యమైనంత తొందరలో సమైక్యత కార్యరూపం ధరించవచ్చునే ఆశాభావాన్ని ఆమె వెలిబుచ్చి ప్రొఫెసర్ బి. సి. కాంబ్లే అధ్యక్షతన గల పార్టీతో అపుడు సంప్రతింపులు జరిగినట్లు తెలియజేశారు.

దాదాసాహెబ్ గయక్వాడ్ అధ్యక్షతన గల పార్టీతో కూడా సంప్రతింపులు ప్రారంభం కాగలవని ఆమె పేర్కొన్నారు.

—:o:—

దేశీయ వైద్యం, హోమియోగా పతి కోర్సు డిప్లొమాదాగల స్నాతకోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18: జి. సి. ఎ. ఎం., జి. సి. యు. ఎం., జి. సి. డి. ఎం., బి. ఎ. ఎం. ఎస్, బి. ఎం. యు. ఎస్. డిప్లమాల ప్రదానానికి స్నాతకోత్సవం ఆగస్టులో జరుగు తుందని దేశీయ వైద్యం, హోమియోపతి శాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియ జేశారు.

ఆగస్టు 15 లోగా దరఖాస్తులుచేరాలి. స్నాతకోత్సవంలో పాల్గొనే వారు 5 రూపాయలు, పరోక్షంగా డిప్లమా తీసుకువేరారు 10 రూపాయలు రుసుముచెల్లించాలి. ఇతర వివరాలు దరఖాస్తు ఫారాలు దేశీయ వైద్య బోర్డు కార్యదర్శి కార్యాలయం సూపర్‌బజార్ భవనం మొదటి అంతస్తు, హైదరాబాదు—2 చిరునామాకు వ్రాసి పొందవచ్చును.

అభివృద్ధి పథకాలు [illegible] లిడి రాగలదు. ఉద్యోగంలో పెన్షనుకంటే కార్యభారాన్ని సహిస్తారు. కుటుంబ వ్యవహారాల్లో వికాసాలు ఏర్పడతాయి. పూర్వపూర్వ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

కర్కాటకం

ముఖ్యమైన పనులు యీ దినం పూర్తి చేయడం మంచిది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సహవాసులతో మీకిది వ్యవహారాలు బాగుంటాయి. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

సింహం

అన్ని వ్యవహారాలకు గౌరవ ప్రతిష్ఠలు బాగా ఉంటాయి. ప్రయాణం గల పనులు యివి ఫలిస్తాయి. స్త్రీలతో వ్యవహారాలు బాగుంటాయి. మఘా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య

ఈ దినం మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగస్థులకు [illegible] వింటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. చిత్తా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

తుల

అన్ని వ్యవహారాల్లోను ఆచితూచి వ్యవహరించడం శ్రేయస్కరమవుతుంది. సహవాసులతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఆరోగ్యం బాగా ఉండదు. విశాఖ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగుంటుంది.

వృశ్చికం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు. వినోదాలకు ఖర్చుపెట్టుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది. అనూరాధ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు

వ్యాపారంలో క్రమం మీద అనుకూలత లభిస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన జంటేలు కలుగుతాయి. పూర్వాషాఢా నక్షత్ర జాతకులకు నిదానం వారికంటే బాగుంటుంది.

మకరం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మాతృవిషయాలను తెల్పుకుంటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం

అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ప్రయాణాలు. కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. బంధువులకు సహాయం చేయగలరు. ధనిష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మీనం

వృత్తి వ్యాపారాలు [illegible] పెరుగుతాయి. కొన్ని వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

—మహేష్

19.7.71 సోమవారం

శ్రీ శుభకృత్ సంవత్సరం 1893 ఆషాఢ మాసం 28

మేషం

సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. స్త్రీలతో ముఖ్యమైన వస్తువులను కొన్నుకుంటారు. విద్యార్థులు జాగ్రత్తగా చదువుకోగలరు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలించగలవు. మృగశిర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

అధిక వ్యయం [illegible]

కర్కాటకం

ముఖ్యమైన పనులు [illegible]

సింహం

[illegible] వ్యవహారాలు [illegible] వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు [illegible] ఫలిస్తాయి. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కన్య

[illegible] వ్యవహారాలు [illegible] ఫలిస్తాయి. కొన్ని వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

—మహేష్

గిరిజన ఆర్థిక సహకార సంస్థ తీరు తెన్నులు

పరిశీలనకు అనధికార సంఘాన్ని నియమించాలని సమితి

ధర్నాల అభ్యర్థన

విశాఖపట్నం, జూలై 18: సంవాయితీ రాజ్య సంస్థలను వెనక్కిలాగి తరువాత ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార ఆర్థిక సహాయ సంస్థ ఉండడం అనావశ్యకమని అది సవ్యంగా పనిచేస్తున్న తీరుతెన్నులు పరిశీలించడానికి అనధికార సంఘాన్ని నియమించాలని అనంతగిరి, పెదబయలు, జి. మాడుగుల, కోటూరుట్ల సమితుల అధ్యక్షులు కోరారు.

గిరిజన ఆర్థిక సహాయ సంస్థ అటవీప్రాంతాలలో అభ్యమయే మామూలు వస్తుసామగ్రిని అరికట్టి చేస్తున్నదని, మామూలు మార్కెట్ ధరకన్నా తక్కువ ధరకు ఖరీదు చేస్తున్నారని ఆరోపించారు. గిరిజనుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికిమారుగా గిరిజనుల ఆర్థిక పరిస్థితిపై దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.

గిరిజన ఆర్థిక సహాయ సంస్థ గిరిజనుల వద్ద నుండి వింతపండు కొనుగోలు చేయడంవల్ల గిరిజనులు బాగా నష్టపోతున్నారని అన్నారు.

అధ్యక్షులు శ్రీయుతులు డి. సన్యాసిదొర, రాయప్పదొర, ఎం. నారాయణరెడ్డి, అంకారెడ్డి సూర్యరాజులు పై విషయాలను తెలియజేస్తున్న పత్రం పై సంతకం చేశారు.

ఎరువులు, బియ్యంరియాయితీలో యిచ్చే ఋణాల విషయం కూడా ప్రస్తావించారు. ఋణాలను పదిరూపాయలో యిస్తే ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. గిరిజనులకు ఋణాలను సంవాయితీ సమితుల ద్వారా పంపిణీ చేయాలని కూడా వారు కోరారు.

గిరిజన ఆర్థిక సహకార సంస్థవారి అప్పుకింద దురాణాలో రిటరయిన ఐదులు ప్రాంతం ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరు పంపులయిన అయిన నుండి గిరిజన యువకులు డిపోలను నిర్వహించవలసిన ఉన్నారు వారు పేర్కొన్నారు. (స్వ.వి.)

వోటర్ల లిస్టుల తయారీ పూర్తి ఫిజన్ చేయాలి

ఎన్నికల కమిషనర్ శ్రీ ప్రగడ [illegible]

విజయవాడ, జులై 18: వోటర్ల లిస్టులు [illegible] చేయడంలో ఫస్టుక్లాస్ అవలంబిస్తున్నవిధానం కాక, వంద విధానాన్ని అవలంబించాలంటూ, ఎలక్షన్ కమిషనర్ శ్రీ సేన్ వర్మకు [illegible] శ్రీ ప్రగడ కోటయ్య ఒక విజ్ఞప్తి [illegible] ఇందా ఈ విధంగా పేర్కొన్నారు.

1970 లో తయారు చేసిన లిస్టులు [illegible] లిస్టులుగా పరిగణించి, వాటిని పట్టి పూర్తులు చేస్తూ [illegible] పరిగణించి [illegible] చేయడం వలన అనవసరమైన [illegible] నిర్లక్ష్యం [illegible] నిజమవుతాయి.

[illegible] ప్రతి వార్డులోను ఎక్కువమంది ఎలక్టరల్ విభాగంగా విభజించి, ఇంటింటికీ వెళ్ళి వోటర్ల పేర్లను [illegible] అలాగే రెండు వేలు పై బడిన ప్రతి గ్రామమును కూడా భాగాలుగా విభజించి లిస్టులు [illegible] సరిగా ఉంటుంది.

1970 లిస్టుల పై ఆధారపడకుండా పూర్తిగా రివిజన్ చేయకపోతే అనవసరమైన ఆస్కారం లేకుండా [illegible] రూపొందించుకోవచ్చునని అభిప్రాయపడ్డారు.

—:o:—

మద్రాసు, జూలై 18: [illegible] ప్రభుత్వం [illegible] ఆర్థిక సహాయాన్ని [illegible] లేదని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి [illegible] సభలో ప్రకటించారు.

కార్మిక సంఘాల దృక్పథంలో మార్పు

మద్రాసులో శ్రమవీర్ అవార్డుల ప్రదాన సభలో కేంద్ర మంత్రి ఆర్.కె. ఖాదిల్కార్ విజ్ఞప్తి

మద్రాసు, జులై 18 : కార్మికులు తమ కృషిని మెరుగుపరుచుకోవడానికి ప్రత్యామ్నాయాలు అన్వేషించి, ఉత్పాదకంగా ఉత్పత్తి చేయడంలో దాని సద్వినియోగం చేయడానికి అవసరమైన భూమి, పుష్కలమైన నీటి సరఫరా ఏర్పాటు చేయడంలో పాలుపంచుకోవలసి ఉన్నదని, కేంద్ర కార్మిక పునరావాస శాఖామంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ నేడు కార్మిక నాయకులకు విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక వ్యవస్థను చైతన్యవంతం చేసే కృషిలో దేశం నిమగ్నమై ఉన్నదని ఆయన అన్నారు. త్వరత్వరగా పెరిగిపోతున్న జనాభా, నిరుద్యోగ భారం పరిణామంగా నిమ్నయ స్థాయి జీవితనిధి అనివార్యమని, ప్రస్తుత దశలో అధికోత్పత్తి పని ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రభావవంతమని ఆయన వివరించారు.

ఇక్కడి ప్రాంతీయ కార్మిక సంస్థలో ఏర్పాటుచేయబడిన సభలో ఆయన జాతీయ శ్రమవీర్ అవార్డులు, జాతీయ భద్రతా అవార్డులు పంచిపెడుతూ పై విషయాలు చెప్పారు.

కార్మికుల ప్రాణాలు, అవయవాల భద్రత తమ బాధ్యతగా యాజమాన్యులు స్వీకరించాలని శ్రీ ఖాదిల్కార్ కోరారు. భద్రత విషయంలో యాజమాన్యులు, కార్మిక సంఘాలు తమకు సమానమైన బాధ్యత ఉన్నదని భావించాలని ఆయన చెప్పారు.

1000 మంది కార్మికులు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో భద్రతాధికారి ఒకరు ఉండాలని జాతీయ కార్మిక కమిషన్ చేసిన సిఫార్సు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని చెబుతూ, కార్మికుల సంక్షేమం కోసం యాజమానులు స్వచ్ఛందంగా తమ పరిశ్రమలలో భద్రతా శాఖలను ఏర్పాటుచేయగలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పరిశ్రమల్లో ప్రమాదాల రేటు 1959లో 14 ఉండగా, 1968 నాటికి 19కి పెరిగిందని, దీన్ని నిలువరించడం అవసరమని ఆయన అన్నారు.

శ్రమవీర్ అవార్డు గ్రహీతలను అభినందిస్తూ, మొత్తము 116 సూచనల ఫలితంగా 21 లక్షల రూపాయల విలువైన బహుమానాలు, 24 లక్షల రూపాయలు పొదుపు పథకాన్ని, ఇదిగాక 13 లక్షల రూపాయల చేరుకు పురస్కారాలు కాని ఖర్చు తగ్గిందని, శ్రీ ఖాదిల్కార్ వివరించారు.

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ఎస్. వి. సుబ్బయ్య కార్మికులు పారిశ్రామికోత్పత్తిని పెంచి, వారి జీవితాలను మెరుగుపరచుకోవడానికి ఇటీవల విడుదలైన పథకాన్ని చిన్న కర్మాగారాలకుకూడా విస్తరింపజేయాలని, ప్రోత్సాహం పరిధిని విస్తృతం చేయాలని కోరారు.

కేంద్ర మంత్రి 25 మంది కార్మికులకు, 38 ఫ్యాక్టరీలకు శ్రీ మహేశ్ అవార్డులు, జాతీయ భద్రతా అవార్డులు ఇచ్చారు.

—o—

విజయవాడలో శాతవాహన కాలేజీ ఆఫీసు ప్రారంభం

విజయవాడ జులై 18· కొత్తగా ప్రారంభింపబడిన శాతవాహన కాలేజీ ఆఫీసును జులై 16 ఉదయం పూజా కార్యక్రమాలతో సత్యనారాయణపురంలో ప్రారంభించారు. పూజా కార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖులు అనేకమంది హాజరయ్యారు. కాలేజి అధ్యక్షులు శ్రీ ఎమ్. లక్ష్మయ్య పూజ నిర్వహించారు. ఆ సందర్భంగా హాజరైన వారందరికీ కాలేజీ కార్యదర్శి శ్రీ జి. ఎస్. రామశాస్త్రి స్వాగతం చెప్పారు.

ఆఫీసు ప్రారంభించబడినట్లుగా శ్రీ రామశాస్త్రి ప్రకటించారు. వివిధ రకాల ప్రత్యుత్తరాలు, కార్యదర్శి, శాతవాహన కాలేజి, హేవాద్రి బిల్డింగ్స్, సత్యనారాయణపురం, విజయవాడ-3 జరుపవలసినదిగా ఆయన ప్రకటించారు.

ఈ ఉత్సవానికి హాజరైన వారిలో శ్రీ వెలిగేటి రామయ్య, శ్రీ బి. విశ్వనాథరావు, శ్రీ డి. ఎల్. నరసింహారావు ప్రభృతులున్నారు.

—o—

ఉపాధ్యాయులకు సెలవు జీతాలు

శ్రీ గిరిధరరావు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జులై 18· 1968 ఏప్రిల్ నుండి ఉపాధ్యాయులకు సెలవు జీతాలు, ఇంక్రిమెంట్ బకాయిలు చెల్లించవలసి యున్నది. 56 లోపల వయస్సు కలవారికి జీతాలు లేనందున ఉపాధ్యాయులకు నానా అవస్థలు పడుతున్నారు, వారికి మూడేళ్లుగా రావలసిన బకాయిలను వరిష్ఠత్వ నిధుల నుండి చెల్లించాలని శాసన మండలి సభ్యుడు శ్రీ మన్నవ గిరిధరరావు మొన్న గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కాసు వెంగళరెడ్డిని అభ్యర్థించారు.

ఇదివరలో తాత్కాలిక ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 1968 జనవరి నుండి 1971 మార్చి వరకు చెల్లించకుండా నిలిపి వుంచిన 50 శాతం కరువుభత్యం ఆయా ఉద్యోగులకు వారసు చేయవలసిందిగా ప్రభుత్వం పంపిన ఉత్తర్వును ఇంతవరకు అమలు పరచక పోవడం విచారకరమని, వెంటనే అడబ్బు చెల్లించాలని శ్రీ గిరిధరరావు కోరారు.

ఈ సందర్భంలో అవసరమైన వర్గాలు కైకావగలవని శ్రీ వెంగళరెడ్డి హామీ ఇచ్చారు.

విజయవాడ బియ్యం వర్తకసంఘం సంతాప తీర్మానం

విజయవాడ, జులై 18: విజయవాడ బియ్యం వర్తకుల సంఘం వారు 13 వ తేదీ సాయంత్రం శ్రీ పొట్ట సత్యనారాయణ అధ్యక్షతన సంఘ కార్యాలయంలో సమావేశమై క్రింది సంతాప తీర్మానాన్ని చేశారు.

కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ సంఘ కార్యదర్శి శ్రీ అట్లూరి వెంకట్రామయ్య ఆకస్మిక మరణానికి సభవారు చింతించుచూ వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

కృష్ణానదికి రేపల్లె వద్ద వంతెన

మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణారావు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 18· మత్స్య సంపద వ్యవసాయ అభివృద్ధికై కృష్ణానదిపై వంతెనలు, పుష్కలమైన నీటి సరఫరాకు నిర్మించాలని, ఈ వంతెనల వలన కోస్తా తీరమైన గుంటూరు జిల్లాలోని నిజాం పట్నం నుండి, కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం వరకు రహదారి పొడవు కూడా కుదించబడుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వి. కృష్ణారావు, ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు సమర్పించిన ఒక విజ్ఞాపనపత్రములో పేర్కొన్నారు.

పైన పేర్కొన్న విధంగా కృష్ణానదిపై వంతెనలు నిర్మించినట్లయితే ఇతర వివరాలతో పాటు ఆనగిండ్ల రేపల్లె ప్రాంతాలకు రాదారులు ఏర్పడటమే కాక నిజాం పట్నంనుండి మచిలీపట్నం వరకు ఏర్పడే రహదారివలన, మత్స్య పరిశ్రమ, వ్యవసాయం, అభివృద్ధి అగుటద్వారా కోస్తా ప్రాంతాలు అభివృద్ధి అవుతాయని ఆయన ఆ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

—o—

శ్రీశైలంలో శివసప్తాహం

శ్రీశైలం, జులై 18· 23వ తేదీ ఆదివారంనుండి శ్రీ శైల క్షేత్రమున శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానములో విశ్వశాంతినుద్దేశించి ఆఖండ శివభజన సప్తాహము జరుపనిశ్చయించారు. 23 నుండి 29 వ తేదీవరకు అనగా 7 రోజులు దేవస్థానం వారి ఖర్చుతో జరుపుటకు నిశ్చయించారు. 30 తేదీన నుండి భక్తులు కోరినప్పటి నుండి రు. 116 లు పరిశుద్ధముగా యిచ్చివారి గోత్ర నామములతో శివసప్తాహ భజనలను నిర్వహించుటకు ఏర్పాటు చేశారు. భక్తులు తమకోరికలు. బిల్లు లు దేవస్థానము వారి పేరిట మనియార్డరు ద్వారాగాని, చెక్కులు (డ్రాఫ్టుల) ద్వారాగాని పంపించి 23వ తేదీనుండి ఆఖండ శివసప్తాహ భజన కార్యక్రమము జరుగునట్లు తోడ్పడవలసినదిగా దేవస్థానం కార్యనిర్వాహక అధికారి కోరుచున్నారు.

—o—

జూనియర్ మర్చంట్స్ ఉద్యోగుల కార్యవర్గం

విజయవాడ, జులై 18: విజయవాడ జూనియర్ మర్చంట్స్ ఉద్యోగుల సమావేశం ఈ నెల 11వ తేదీన జరిగింది. శ్రీ జె. పాని సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

జూనియర్ మర్చంట్సు వద్ద పని చేసే ఉద్యోగులందరు ఒక క్రెడిట్ యూనియన్ స్థాపించుటకు తీర్మానించారు. ఈ క్రింది వారితో ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ జె. పాని సూర్యనారాయణ ఉపాధ్యక్షులు శ్రీ కూరపాటి హరిప్రసాదశర్మ, ప్రధాన కార్యదర్శి శ్రీ వెలమకన్ని వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి శ్రీ తమ్మన వెంకటేశ్వరరావు, కోశాధికారి శ్రీ కొల్లూరు వెంకటరత్నం శ్రీ వి. శేషాద్రి వందన సమర్పణ చేశారు.

—o—

ఆర్.ఎస్.ఎస్. ఉద్యోగుల వైడివిజన్ కార్యవర్గం

విజయవాడ, జులై 18 : అఖిలభారత ఆర్. ఎం. ఎస్. ఎంప్లాయీస్ యూనియన్ వైడివిజన్ వార్షికోత్సవము ఈ నెల 14వ తేదీన గుంటూరులో జరిగింది. 1971—72 సంవత్సరానికి క్రిందివారితో ఏకగ్రీవముగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ సి. హెచ్. ఎస్. ఆర్. ఆంజనేయులు (విజయవాడ) ఉపాధ్యక్షుడు శ్రీ వి. మృత్యుంజయరావు (తెనాలి) కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. గాలిబ్ (విజయవాడ) సహాయ కార్యదర్శి శ్రీ సి. రామానుజులు (విజయవాడ) కోశాధికారి శ్రీ పి. నరసింహం (విజయవాడ), ఆడిటర్ శ్రీ కె. ఎం. శర్మ (నెల్లూరు).

—o—

విజయవాడ బియ్యం వర్తకసంఘం

విజయవాడ, జులై 18: విజయవాడ బియ్యం వర్తకుల సంఘం వారు 13 వ తేదీ సాయంత్రం శ్రీ పొట్ట సత్యనారాయణ అధ్యక్షతన సంఘ కార్యాలయంలో సమావేశమై క్రింది సంతాప తీర్మానాన్ని చేశారు.

కృష్ణాజిల్లా రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ సంఘ కార్యదర్శి శ్రీ అట్లూరి వెంకట్రామయ్య ఆకస్మిక మరణానికి సభవారు చింతించుచూ వారి ఆత్మకు శాంతి కలుగచేయాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ టి. వి. నరసింగరావు కంకిపాడు సమితి మత్స్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం.

బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యపై మధ్యవర్తిత్వం

ఇస్లాం దేశాల సచివాలయం కార్యదర్శి టుంకు అబ్దుల్ రహ్మాన్ సంసిద్ధత

ఇస్లామాబాద్, జులై 18 : శరణార్థుల సమస్య పరిష్కారానికి భారత, పాకిస్తాన్‌ల మధ్య మధ్యవర్తిత్వం నెరపడానికి ఇస్లాం దేశాల శాశ్వత సచివాలయ ప్రధాన కార్యదర్శి శ్రీ టుంకు అబ్దుల్ రెహ్మాన్ తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.

తూర్పు పాకిస్తానులో బంగ్లాదేశ్ గెరిలాయిస్ శరణార్థులకు ముస్లిం దేశాలతో సమిష్టి సహాయం చేయించడానికి తాము ప్రయత్నిస్తున్నట్లు మలేసియా మాజీ ప్రధాని శ్రీ రజ్మాన్ పేర్కొన్నారు.

మధ్యవర్తిత్వం నెరపుతున్నారా అన్నప్రశ్నకు అవును చెబుతూ, నాకు ఇప్పుడు రాజకీయాలతో సంబంధం లేదు. మత వ్యవహారాలకు నా కాలాన్ని పూర్తిగా వినియోగిస్తున్నాను. అయితే కోరే పక్షములో నాకు చేతనయినంత చేయడానికి నేను సంసిద్ధంగా ఉన్నాను అని చెప్పారు.

తను సంస్థ చేసిన సహాయాలన్నీ ఒక నివేదికను సెప్టెంబరులో కాబూల్‌లో జరిగే ముస్లిం దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి సమర్పించబడుతుందని తెలిపారు.

యిందు విదేశాంగమంత్రి సర్దార్ మహమ్మద్ ఖాన్, ముస్లిం దేశాల రాయబారులు కలిసికొన్నారు.

అమెరికా, చైనాలపై బంగ్లా నాయకుని విమర్శ

భోపాల్ : బంగ్లాదేశ్ ప్రజలకు అమెరికా చైనాల మైత్రితోనాని, శత్రుత్వంతోనాని సంబంధం లేదని బంగ్లాదేశ్ ఉపాధ్యక్ష ప్రతినిధివర్గం నాయకుడు ప్రొఫెసర్ సజహారులో ఇస్లాం నిన్న ఇక్కడ చెప్పారు.

బంగ్లాదేశ్ ఉద్యమాన్ని చైనా వ్యతిరేకిస్తున్నదనీ, అమెరికా పాత్ర అందరికీ తెలిసినదేనని ఆయన అన్నారు. అందుచేత ఆ దేశాలనుంచి బంగ్లా ప్రజలు ఏమీ ఆశించడం లేదనీ, బాధపడుతున్న బంగ్లాదేశ్ ప్రజల పట్ల ఈ దేశాలు కనీసం సానుభూతి అయినా వ్యక్తం చేయలేదనీ అన్నారు.

బంగ్లా ఉద్యమం పట్ల అరబ్ రాజ్యాలు వహిస్తున్న ఉదాసీన వైఖరి దురదృష్టకరమన్నారు. బంగ్లాదేశ్‌లో ఒక పథకం ప్రకారం మారణహోమం జరుగుతూంటే, అరబ్‌దేశాలు మౌనంగా ఉన్నాయనీ, ఇవి సుల్తానుల పాలనలోను, నియంతల పాలనలోను ఉండడం వల్ల ఈ దేశాలు పాకిస్తాన్ పట్ల సానుభూతి చూపుతున్నాయనీ అన్నారు.

సమితిని గురించి ప్రస్తావించగా, అది చనిపోయిందనీ, పూర్తిగా నిరుపయోగమైన సంస్థ అనీ ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌ను భారతదేశం గుర్తించినంతలో పాకిస్తానుతో యుద్ధం రాదనీ తమకు కావలసింది భారతదేశ ఆయుధాలే కాని భారత సైన్యం బంగ్లాదేశ్‌లో ప్రవేశించడం కాదనీ అన్నారు. తమ దేశరక్షణకు పోరాటం జరపడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

—o—

మే నెలలో రు 132 కోట్లు ఎగుమతులు

న్యూఢిల్లీ, జులై 18 . ఈ సంవత్సరం మేనెలలో 132.16 కోట్ల రూపాయల మేరకు భారతనుండి ఎగుమతులు జరిగాయి. పోయిన సంవత్సరం మేనెలలో జరిగిన ఎగుమతులకంటే ఈ మొత్తము 14 కోట్ల రూపాయలు ఎక్కువ.

అయితే దిగుమతుల విషయములో మే నెలలో పరిస్థితి అనుకూలంగా లేదు. మే నెలలో 159.15 కోట్ల రూపాయల వస్తువులు దిగుమతి చేసుకున్నారు. పోయిన సంవత్సరం మేనెలలో 117.76 కోట్ల రూపాయల వస్తువులే దిగుమతి చేసుకున్నారు.

—o—

న్యూఢిల్లీ, జులై 18 : పెట్టుబడుల విస్తరణ అనే అంశంపై ఈ నెల 24వ తేదీన మద్రాసులో గోష్ఠి జరుగనుంది.

భారతీయ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య ఏర్పాటుచేస్తున్న ఈ గోష్ఠికి తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ప్రారంభోత్సవము చేస్తారు.

సమాజ దృక్పథానికి అనువుగా ప్రసారాలు

ఆకాశవాణి గౌరు గోవరావు విజ్ఞప్తి : కాంపర్‌కు సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 18 : సమాజ దృక్పథానికి అనువుగా ఉన్న ప్రసారాలు ఆకాశవాణి ప్రసారము చేయాలని సమాచారశాఖ మంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు నిన్న ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర మాతృ సంచాలకుడు శ్రీ వి. ఎస్. ఎస్. కాంపర్ గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన ఒక సన్మాన సభలో ఆకాశవాణి అధికారులను కోరారు.

ఆకాశవాణి ఒక ప్రభుత్వేతర సంస్థగా ఉంటే కార్యక్రమాలు సమతుల్యంగా ఉండేవనాని తమకు అనిపిస్తున్నదని శ్రీ వానుదేవరావు తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

అంతకుముందు నాట్య సంఘం సహాయ కార్యదర్శి శ్రీ సోవిందు చౌధురి అతిథులకు స్వాగతం పలికారు.

ఆకాశవాణిలో వార్తాప్రసారాలు చదివే వారికి మంచి భాష, శిక్షణ ఉండాలని శ్రీ కె. వీరభద్రరావు (తెలుగు అకాడమీ) అన్నారు. నాట్య సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. కృష్ణ, కూడా అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

శ్రీ కాంపర్ గొప్ప ఉర్దూ కవి అనీ, ఆయన పెక్కు రచనలు చేశారనీ, వివిధ ఆకాశవాణి కేంద్రాలలో పనిచేసే అనుభవం గణించారనీ ఆయన సంచాలకత్వం క్రింద ఆకాశవాణి కార్యక్రమాలు శ్రోతల మన్ననలు అందుకోగలవని తాము ఆశిస్తున్నట్లు శ్రీ వీరభద్రరావు, శ్రీ ఎ. ఆర్. కృష్ణలు అన్నారు.

శ్రీ కాంపర్ తగుపిధంగా సమాధానం చెప్పారు. శ్రీ డి. ఎస్. రాపు వందనసమర్పణతో సభ ముగిసింది.

'నిక్సన్ నిర్ణయం అవివేకమైనది'

తైవాన్ విమర్శ: యుగోస్లావియా, జపాన్‌ల హర్షం: చైనావిధానంపై చౌ ఎన్—లై వివరణ

తైపే, జులై 18 · అమెరికా అధ్యక్షుడు నిక్సన్ వచ్చేఏడాది మేనెలలో పెకింగ్ సందర్శించనున్నారన్నవార్త తెలియగానే కోమింటాంగ్ చైనాలోని రాజకీయ నాయకులు నిశితంగా విమర్శించారు. పత్రికలు కూడా నిక్సన్ వైఖరిని విమర్శించాయి.

తైవాన్ పార్లమెంటులో విదేశ వ్యవహారాల సంఘం కన్వీనరు శ్రీ టూన్ జింగ్ హాట్లా మాట్లాడుతూ నిక్సన్ నిర్ణయం అవివేకమైనదని అన్నారు.

కొరియా, వియత్నామ్ యుద్ధాలలో వేలాది అమెరికన్ యువకులు మరణించడం ఇప్పుడు వృథా అని తోస్తోందనీ, దురాక్రమణదారుడికి నిక్సన్ 'బహుమతి' ఇస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

నిక్సన్ నిర్ణయం మిత్రులకు నిరాశనీ, శత్రువులకు సంతోషాన్నీ కలిగిస్తున్నదని మిస్ చాంగ్ సియుయాన్ వ్యాఖ్యానించారు.

నిక్సన్ పెకింగ్ వెళ్లడం జరిగితే, అంతకన్నా బుద్ధి తక్కువ పని మరొకటివుండజాలదని తాను భావిస్తున్నానని తైవాన్ శాసన సభ సభ్యురాలు విమర్శించారు.

నిక్సన్, చౌ ఎన్—లై ఆహ్వానాన్ని అంగీకరించడం ద్వారా విలువల్నామే తమ పోరాటమని అంగీకరించారని, కమ్యూనిస్టుల నిస్తరణ వాదాన్ని ప్రోత్సహిస్తున్నారని పార్లమెంటు సభ్యుడు హంగ్‌యాన్—చియు అన్నారు.

తైపేలోని అన్ని పత్రికలు నిన్న సంపాదకీయాలలో నిక్సన్ వైఖరిని నిశితంగా విమర్శించాయి.

పెకింగ్ సందర్శన పత్రాన్ని ప్రకటించడం ద్వారా నిక్సన్ ఎన్నికయిన రాయబారి నిన్న కలకు ప్రచారం ఇస్తున్నదనీ ప్రారంభించినట్లుగా పుస్తకాని అధికారకోమింటాంగ్ పార్టీ పత్రిక 'డెయిలీ న్యూస్' వ్యాఖ్యానించింది.

నిక్సన్ తమను తాను కించపరచుకోవడమే గాక, అమెరికాను కూడా కించపరుస్తున్నారని మరొక పత్రిక విమర్శించింది.

యుగోస్లావియా హర్షం

బెల్ గ్రేడ్, జులై 18 · పెకింగ్ సందర్శించాలని నిక్సన్ తీసుకున్న నిర్ణయం పట్ల యుగోస్లావియా విదేశాంగమంత్రిత్వశాఖ నిన్న రాత్రి ఒక ప్రకటనలో హర్షం తెలిపింది.

నిక్సన్ యాత్ర అత్యంత ప్రధానమైనదనీ, ప్రపంచ శాంతికి ఎంతగానో తోడ్పడగలదనీ ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

సి. పి. ఐ. ఖండన

చైనా సందర్శించనున్నదని చైనా నిక్సన్‌ను ఆహ్వానించడం ద్వారా దాని ఆధిపత్య వాదాన్ని ప్రకటించుకున్నదనీ భారత మితవాద కమ్యూనిస్టు పార్టీ నిన్న ఒక ప్రకటనలో విమర్శించారు.

అమెరికా, చైనాలు తమ సంకుచిత ప్రయోజనాలకోసం దగ్గరకు చేరుతున్నవనీ, ముఖ్యంగా రష్యాను ఏకాకిగా చేయాలనీ అమెరికా కోరుతున్నదనీ ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

కె. కె. షా విమర్శ

రష్యాను ఏకాకిగా చేయాలన్న తలంపుతో అమెరికా, చైనాలు దగ్గరకు చేరుతున్నట్లు కనిపిస్తున్నదని తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా వ్యాఖ్యానించారు.

జపాన్ ప్రధాని హర్షం

నిక్సన్ పెకింగ్ పర్యటనపట్ల జపాన్‌లో అమెరికా సంబంధాలు చెరుగనవచ్చునని ప్రధాని సాతో, నిక్సన్ పర్యటన సంతోషదాయకమైనదనీ జపాన్ ప్రధాని ఇసాకు సాటో నిన్న టోక్యోలో పార్లమెంటులో వ్యాఖ్యానించారు.

నిక్సన్, మావోను అనేసియూహోను కూడా కలుసుకుంటారని టోక్యోలో తెలియవచ్చింది.

నిక్సన్ పతిమణితో, ఇద్దరు కుమార్తెలతో కూడా పెకింగ్‌నుంచి అప్పాలాచి వెళ్లవచ్చునని ప్రముఖ జపాన్ పత్రిక 'అసిషింబున్' వ్రాసింది.

కలకత్తాలోని బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి హుస్సేన్ అలీ ఎ్యాట్లాడుతూ, నిక్సన్ నిర్ణయం పట్ల పూర్తి తెలిపారు.

చైనా ఖైదీ చౌ ఎన్-లై వివరణ

క్రింటటి నెలలో రుమేనియా అధ్యక్షుడు నికోలయ్ సౌసు న్యూ పెకింగ్ వెళ్లినప్పుడు చౌ ఎన్—లై క్రింది విధంగా చెప్పినట్లు తెలియవచ్చింది.

"రష్యా వోసాన్నీ, అమెరికా 'తేడాలూ'మాట లనుగా; జాగ్రత్తగానమనించాలి. సామ్యాజ్యవాదుల పట్ల స్పష్టంగా వ్యవహరించాలి. మనం మాజనతికం గాయబడ్డ తికంగా గుర్తుపుట్టుకోవలసి వుండాలి. అప్పుడే మనం విజయాన్ని సాధించగలం. ప్రపంచ యుద్ధాన్ని నివారించగలం.

అమెరికా, రష్యాలు రెండు పెద్ద రాజ్యాలు ప్రపంచాధిపత్యంకోసం రెండూ ప్రయత్నిస్తున్నవని ప్రస్తుతం చైనా విదేశాంగ విధానానికి చౌ ఎన్—లై రూపురేఖలు దిద్దుతున్నట్లు భావించబడుతోంది.

కిస్సాంగ్ నిక్సన్‌ను ఆహ్వానించడం ద్వారా దాని ఆధిపత్య వాదాన్ని ప్రకటించుకున్నదని భారత మితవాద కమ్యూనిస్టు పార్టీ నిన్న ఒక ప్రకటనలో విమర్శించారు.

అమెరికా, చైనాలు తమ సంకుచిత ప్రయోజనాలకోసం దగ్గరకు చేరుతున్నవనీ, ముఖ్యంగా రష్యాను ఏకాకిగా చేయాలని అమెరికా కోరుతున్నదనీ ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

కె, కె. షా విమర్శ

రష్యాను ఏకాకిగా చేయాలన్న తలంపుతో అమెరికా, చైనాలు దగ్గరకు చేరుతున్నట్లు కనిపిస్తున్నదని తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా వ్యాఖ్యానించారు.

జపాన్ ప్రధాని హర్షం

నిక్సన్ పెకింగ్ పర్యటనపట్ల జపాన్‌లో అమెరికా సంబంధాలు చెరుగనవచ్చునని, నిక్సన్ పర్యటన సంతోషదాయకమైనదనీ జపాన్ ప్రధాని ఇసాకు సాటో నిన్న టోక్యోలో పార్లమెంటులో వ్యాఖ్యానించారు.

నిక్సన్, మావోను అనేసియూహోను కూడా కలుసుకుంటారని టోక్యోలో తెలియవచ్చింది.

నిక్సన్ పతిమణితో, ఇద్దరు కుమార్తెలతో కూడా పెకింగ్‌నుంచి అప్పాలాచి వెళ్లవచ్చునని ప్రముఖ జపాన్ పత్రిక 'అసిషింబున్' వ్రాసింది.

కలకత్తాలోని బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి హుస్సేన్ అలీ ఎ్యాట్లాడుతూ, నిక్సన్ నిర్ణయం పట్ల పూర్తి తెలిపారు.

చైనా ఖైదీ చౌ ఎన్-లై వివరణ

క్రింటటి నెలలో రుమేనియా అధ్యక్షుడు నికోలయ్ సౌసు న్యూ పెకింగ్ వెళ్లినప్పుడు చౌ ఎన్—లై క్రింది విధంగా చెప్పినట్లు తెలియవచ్చింది.

"రష్యా వోసాన్నీ, అమెరికా 'తేడాలూ'మాట లనుగా; జాగ్రత్తగానమనించాలి. సామ్యాజ్యవాదుల పట్ల స్పష్టంగా వ్యవహరించాలి. మనం మాజనతికం గాయబడ్డ తికంగా గుర్తుపుట్టుకోవలసి వుండాలి. అప్పుడే మనం విజయాన్ని సాధించగలం. ప్రపంచ యుద్ధాన్ని నివారించగలం.

అమెరికా, రష్యాలు రెండు పెద్ద రాజ్యాలు ప్రపంచాధిపత్యంకోసం రెండూ ప్రయత్నిస్తున్నవని ప్రస్తుతం చైనా విదేశాంగ విధానానికి చౌ ఎన్—లై రూపురేఖలు దిద్దుతున్నట్లు భావించబడుతోంది.

విజయవాడ డివిజన్ జీవిత భీమా ఏజంట్ల వార్షిక సమావేశం

విజయవాడ, జులై 18· విజయవాడ డివిజన్ జీవితభీమా ఏజంట్ల 13 వ వార్షిక సర్వసభ్య సమావేశం జులై 10వ తేదీ మధ్యాహ్నం, పెరిడండ్ల హనుమంతరావు (గంధాలయంలో జరిగింది. లక్ష్మి భారత లైఫ్ ఇన్సూరెన్సు ఏజంట్లు) సమాఖ్య కార్యవర్గ సభ్యుడు శ్రీ ఎస్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఢిల్లీ సమావేశంలో జరిగిన చర్చలగూర్చి సభలో వివరించారు. అనంతరం క్రింది వారితో 1971—72 సంవత్సరానికి ఏకగ్రీవంగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ అలపాటి వెంకటరత్నం. ఉపాధ్యక్షులు శ్రీ కొత్త మహాలక్ష్మి, డాక్టర్ కె. రంగారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, సహాయకార్యదర్శి శ్రీ సి. భాస్కరరావు, కోశాధికారి శ్రీ జి. ఎస్. రాజచంద్రుడు, మరి 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంలో ఈ డివిజన్‌లో ప్రమోషన్ పై బదిలీ అయిన వారికి వీడ్కోలు, కొత్తగా వచ్చిన వారికి స్వాగతం చెప్పారు.

సీనియర్ డివిజనల్ మేనేజరు శ్రీ ఎం. రామారావు అధ్యక్షత వహించారు. ఇన్సూరెన్సు అధికారులు శ్రీయుతులు ఎమ్. చంద్రగుప్త, ఆర్. కె. నరసింహం, ఎమ్. మురళీ మనోహర్, ఆర్. అయ్యరాయుడు, పై. ఎస్. మూర్తి ప్రసంగించిన తరువాత శ్రీ ఎస్. సత్యనారాయణ మరి కొందరు ఏజంట్లు ప్రసంగించిన తరువాత శ్రీ కొత్త మాధవరావు వందన సమర్పణ చేశారు.

ఈవార్షికోత్సవసందర్భంగా శ్రీయుతులగుంట్ల పిచ్చయ్య గారి భార్య శేషమమ్మగారు తన భర్త పేర వచ్చిన ఇన్సూరెన్సు క్లెయిమును రు. 38 వేలోను, రు. 2500 లు పటాటలో నడుస్తున్న బడుతున్న పేద విద్యార్థి సంస్థ సేవానికేతన్‌కు విరాళంగా ఇచ్చారు.

విజయవాడ లైన్స్‌క్లబ్‌లో శ్రీ రజనీకాంతరావు ప్రసంగం

విజయవాడ, జులై 18: జీవితంలో జరిగే సంఘటనలన్నీ నిరంతరాలు అని అవి ఎల్లప్పుడూ తిరుగుతూంటాయి అంటూ సాదాసీధాసాగా గేయాలతో 16 వ తేదీ సాయంత్రం సిటారా హోటల్‌లో జరిగిన, విజయవాడ పట్టణ లైన్స్‌క్లబ్‌వారి సాధారణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయవాడ ఆకాశవాణి కేంద్ర డైరెక్టర్ శ్రీ బాలాంత్ర రజనీకాంతరావు ఏమనించారు.

ఈ సమావేశానికి అధ్యక్షులు శ్రీ అండవిల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి గూర్చి శ్రీ సత్యనారాయణ పరిచయం ప్రసంగం చేశారు.

శ్రీ రజనీకాంతరావు గేయాలపై సభ్యుల అభిప్రాయం వివరించిన అనంతరం కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

రాష్ట్రవెయిట్ లిఫ్టింగ్ పోటీలు

కాకినాడ, జులై 18 : 25వ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ మరియు ఆంధ్రశ్రీ శరీర సౌష్టవ పోటీలు ఆక్టోబరు తొమ్మిది పదవ తేదీలలో తూర్పు గోదావరిజిల్లా వెయిట్ లిఫ్టింగ్ సంఘం ఆధ్వర్యంలో కాకినాడలో జరుగుతాయి.

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

తేది 3—8—71 నుండి 5—8—71 [illegible] శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయములో [illegible]

తేది 2—8—1971 రాత్రి అంకురార్పణ [illegible] తిరుమల తిరుపతి

మెట్ట తాలూకాలకు మరిన్ని రిగేషన్ పథకాలు

ప్రభుత్వం యోచన: ముఖ్యమంత్రి వివరణ: వెంకటగిరి విద్యుత్ పథకం ప్రారంభం

(స్వకీయ విలేకరి)

నెల్లూరు, జులై 18: అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను అందరికీ సరిసమానంగా అందజేస్తూ సామాజిక న్యాయంతో పాటు పెంపుదలను సమకూర్చడమే ప్రభుత్వ నిధానం అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెంకటగిరి విద్యుత్ క్లస్టర్ పథకానికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు అందరూ అనుభవించాలని అయన కోరారు. దారిద్ర్యం నిర్మూలనకు అభివృద్ధి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు

వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు విద్యుత్శక్తిని వినియోగించుకొనవలసిందిగా వెంకటగిరి తాలూకా ప్రజలకు ముఖ్యమంత్రి సలహా యిచ్చారు.

మెట్టతాలూకాలలో వ్యవసాయాభివృద్ధి

మెట్ట తాలూకాలలో వ్యవసాయాభివృద్ధి కరవడానికి మరిన్ని మైనర్ ఇరిగేషన్ పథకాలు చేబూనాలని ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు.

భూస్వాముల దౌర్జన్యంలో పేదల్ను తీసుకు రావడం ద్వారా భూసంస్కరణలు, అస్తులపై పరిమితి విధించడం వంటి కార్యక్రమములు జరుపవచ్చునన్నారు. అహింస, గాంధేయ మార్గాల ద్వారా వారికి నచ్చచెపుతారన్నారు.

సాధ్యమైనంత త్వరలో వెంకటగిరి తాలూకాలోని భూములులేని పేదలకు అటవీ బంజరులను పంపిణీ చేసే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందని వెంకటగిరి కుమార రాజా సమర్పించిన వినతి పత్రానికి సమాధానం చెపుతూ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లా వెంకటగిరిలో రూ. 90 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న క్లస్టర్ విద్యుత్ పథకానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షత వహించారు. ఈ పథకాన్ని సాధించడానికి వెంకటగిరి రాజా చేసిన కృషిని అభినందించారు.

ఈ పథకంవల్ల వెంకటగిరి తాలూకాలోని 72 గ్రామాలకు విద్యుత్ సౌకర్యం సమకూరుతుంది. 30 గ్రామాలకు ఈ సంవత్సరమే విద్యుత్ సమకూరుస్తారు.

ఈ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌కు పది క్లస్టర్ పథకాలు అభ్యసైనాయి విద్యుత్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు చెప్పారు.

అలాంటివి మరి 12 పథకాలు కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయన్నారు.

నెల్లూరు జిల్లాలోని సూడూరు, సూళ్ళూరుపేట, అల్మకూరు, ఉదయగిరి తాలూకాలకు గ్రామీణ విద్యుదీకరణ క్లస్టర్ పథకాలు లభ్యం కావాలన్న అభిప్రాయాన్ని సివిల్ సప్లయిల మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి వ్యక్తపరచారు.

సామరస్య ప్రాతిపదికపై దర్యాప్తు సాగుతున్నదని, కొంతమంది రాజకీయవేత్తలు చేస్తున్న ప్రచారాన్ని విశ్వసించవద్దని అయన కోరారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ గోపాల కృష్ణారెడ్డి తదితరులు ప్రసంగించారు.

శ్రీ వి.జి.కె. యాచేంద్ర వందన సమర్పణ చేశారు.

పదివేలమంది ప్రజలు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు. అధికారులు అనధికార ప్రముఖులు ఉత్సవ సభకు హాజరయినారు.

మూడు నెలల ఇజారా మొత్తాన్ని రద్దు యితీ ఇయ్యాలి

ధవళేశ్వరం ముగింపు సమావేశంలో ఇజారాదారుల తీర్మానం

(స్వకీయ విలేకరి)

రాజమండ్రి, జూలై 18: అక్రమ సారా వ్యాపారుల పోటీని అట్టుకట్టడానికు మూడు నెలల ఇజారా మొత్తాన్నయినా 1970—71 సంవత్సరానికి రాయితీగా ఇప్పించాలని ప్రభుత్వాన్ని రెండు రోజులపాటు శాసన సభ్యుడు శ్రీ కుడుపూడి ప్రభాకరరావు అధ్యక్షతన ధవళేశ్వరంలో జరిగిన రాష్ట్ర సారా ఇజారాదారుల, కల్లు వ్యాపారుల ముగింపు సమావేశంలో తీర్మానించారు. నిర్ణయించబడిన ఇజారాదార్లందరికీ లీటరు 1—23 పైసలకు ప్రభుత్వసారా సప్లయి చేయాలని, ఇజారా పద్ధతిని రద్దుచేసి, లైసెన్సు పద్ధతిని ప్రవేశ పెట్టాలని, పురాతనకాలం నాటి ఎక్సైజు చట్టాన్ని రద్దుచేసి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నిబంధనలను రూపొందించాలని, కల్లుగీత సహకార సంఘాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా కల్లు విక్రయాలు సాగించే ఏర్పాట్లు చేయాలని, ఈ వ్యాపారాలు సాగించే వారికి జాతీయం చేయబడిన బ్యాంకుల నుంచి పరపతి సౌకర్యం కలిగించాలని మండల స్థాయిలో టించరు విక్రయాలను నిషేధించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

రాష్ట్ర సంఘానికి క్రిందివారు ఎన్నికయినారు. అధ్యక్షులుగా నాగర్‌కర్నూలు నియోజకవర్గ శాసన సభ్యుడు శ్రీ వి. ఎన్. గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీ పంపాని చంద్రశేఖరరావు (భీమవరం), శ్రీ పంపాని గోపాలకృష్ణ (అమలాపురం), పార్థన రామారావు (విశాఖపట్నం), శ్రీ కాసాని భుజంగరావు (రాజమండ్రి), ప్రధాన కార్యదర్శి శ్రీ కోనేటి సత్యం (ధవళేశ్వరం) సహాయ కార్యదర్శులు శ్రీ బండ్లగనారాయణ మూర్తి, శ్రీ పి. పుల్లయ్యేట్టి, కోశాధికారి శ్రీ పి. సత్యనారాయణరావు మరి ఇద్దరు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

రాబర్టింటి జులై 18: తూర్పు జర్మనీతో పశ్చిమ్ జర్మనీ ఆధ్వర్యనభావిలో ఆర్థిక వాణిజ్య సంబంధాలను నెలకొల్పదలచినట్లు అభిజ్ఞ వర్గాలవారు మొన్న ఇక్కడ తెలియజేశారు.

ఈనెల 14 న న్యూయార్క్‌లో భారత—యుగోస్లావ్ చెల్లింపుల ఒప్పందంపై భారత విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా, యుగోస్లావియా మంత్రి శ్రీ మిరాన్ మెజాక్ సంతకాలు చేశారు.

బండరులో మాయమైన శిలా ఫలకాలు మద్రాసు చేరిక

ఆచూకీ తీయడానికి పోలీసుల పయనం

(స్వకీయ విలేకరి)

బందరు, జులై 18: ఆంధ్ర జాతీయ కళాశాలలో మాయమైన పాలరాతి శిలాఫలకం మద్రాసులో ఒకరికి అమ్మకం జరిగినట్లు పోలీసులకు తెలిసినందున, దానిని స్వాధీనం పరచుకొనడానికి స్థానిక డి. ఎస్. పి. శ్రీ జి. పుల్లారెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. సాంబశివరావు, సబ్—ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వి. రమణరావులు మద్రాసు వెళ్లినట్లు తెలియవచ్చింది.

ఈ సందర్భములో పోలీసులకు ఇక్కడ పట్టుబడిన శ్రీ ఆర్. కె. మాధవ్ ఈ అమ్మకం సంగతి చెప్పి, తిరిగి దానిని పోలీసువారికి అప్పగించగలనని చెప్పడం జరిగినందున, ఆయనను కూడా పోలీసు అధికారులు వెంట బెట్టుకుని వెళ్లినట్లు చెప్పబడుతున్నది.

శ్రీ ఆర్. కె. మాధవ్ ఇంటినుంచి పోలీసులు స్వాధీనపరచుకున్న శిలాఫలకాలు గురించి పోలీసువర్గాల ద్వారా కింది వివరాలు తెలియవచ్చాయి:

ఇరువురు స్త్రీమూర్తులున్న ఫలకం పొడవు 27 అంగుళాలు, వెడల్పు 16 అంగుళాలు, మందం 4 అంగుళాలు ఉన్నది.

బవద్దస్థూపంపై శిల్పకళతో చెక్కబడిన రెండవ శిలాఫలకం పొడవు 52 అంగుళాలు, వెడల్పు 19 అంగుళాలు, మందం నాలుగువ్వర అంగుళాలు ఉన్నది.

ఈ రెండూగాక అడుగు ఎత్తులో కొద్దిగా టబ్బాతిని ఉన్న ఎర్రరాతి విగ్రహంకూడా ఉన్నది. అయితే ఇది రామానుజాచార్యుల వారిదని చెబుతున్నారు. ఈ విగ్రహం మెడతో రెండు వరసలలో తులసిపూస లమాదిరి దండ కూడా చెక్కబడి ఉన్నది.

ఈ మూడు విగ్రహాలు పోయిన విషయం ఆంధ్ర జాతీయ కళాశాలవారికే తెలియదట. పోలీసులు తమ అన్వేషణలో బయటకు తేగా ఈ మూడు తమ కళాశాలకు చెందినవిగా కళాశాల అధికారులు గుర్తించారట.

15వ తేదీ ఆంధ్రపత్రిక మొదటి పేజీలో ప్రకటించబడిన రెండు బొమ్మల శిలాఫలకం మదరాసుకు అమ్మకం చేసినట్లు, ఇది కొన్నవాని పేరు, చిరునామా, ఇది చేరవేసిన కారు వగయిరా పూర్తి సమాచారం పోలీసులకు అందినట్లు తెలిసింది.

ఈ శిలాఫలకం మద్రాసులో కొన్న వ్యక్తి ఆంధ్రుడే అయినా, అతని భార్య విదేశానికి చెందినదని, వారిరువురు ఈ విధమైన వ్యాపారంలో బహు నేర్పరులని కూడా తెలిసింది.

మొన్న శ్రీ ఆర్. కె. మాధవ్ ఇంటిపై దాడి చేసిన పోలీసు బృందంలో ఇనుగుదురు సబ్—ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వి. రమణరావు ఈ కేసు గురించి 9వ తేదీ నుండి ప్రత్యేకంగా పని చేస్తున్నారు, రాబర్ట్‌సన్‌పేట సబ్—ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. మురళి, సర్కిల్—ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. సాంబశివరావులు ఉన్నారు. పెద్ద ఎత్తున పోలీసు సిబ్బందితో మూడు గంటలు సోదా చేసి, పాతి పెట్టబడిన ఈ విగ్రహాలు త్రవ్వి తీశారు. ఈ కార్యక్రమం అంతా బాధ్యతగల పెద్దమనుష్యుల సమక్షములో జరిగిందని, ఈ మధ్యవర్తుల రిపోర్టుపై శ్రీ ఆర్. కె. మాధవ్‌కూడా సంతకం చేసినట్లు, పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ సాంబశివరావు చెప్పారు.

బందరు డి. ఎస్. పి. శ్రీ జి. పుల్లారెడ్డి పర్యవేక్షణలో ఈ కేసు ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

ఈ కళాశాలలో ఈ శిలాఫలకం మాయమైన విషయం 9వ తేదీ ఉదయం కళాశాలకు చెందిన హైస్కూలు విద్యార్థులు తిరువూరు గుర్తించారు. వీరి వయస్సు 10, 11 ఏండ్లకు మించి లేవు. వీరిలో ఒక విద్యార్థి మొదటి ఫారంలో ఉత్తీర్ణుడయినాడు. రెండవ విద్యార్థి మొదటి ఫారం తప్పాడు. వీరిరువురు ఆ శిలాఫలకానికి నిత్యం పూలుపెట్టి పూజ చేస్తారట. 8 ఉదయం ఉన్న ఫలకం 9 ఉదయానికి మాయమైనదని ఉపాధ్యాయులకు చెప్పడంతో ఈ కథ వీధి కెక్కింది.

కుట్టుపని కేంద్రం

అమలాపురం, జులై 18: ఇచ్చటకు నాలుగు మైళ్ళ దూరములో గల గూడాల గ్రామంలో తూర్పు గోదావరి జిల్లా మహిళా సంక్షేమ అధికారి శ్రీమతి పి. రాజరాజేశ్వరి కుట్టుపని కేంద్రమునకు ప్రారంభోత్సవం చేశారు. మహిళలు అందరూ ఈ కేంద్రమును ఉపయోగించుకొనవలసినదని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భమున జరిగిన సభకు అమలాపురం సమితి అధ్యక్షులు శ్రీ శిరంగు కుక్కుటేశ్వరరావు అధ్యక్షత వహించారు. అమలాపురం బి. డి. ఒ. శ్రీ పి. వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

సర్పంచ్ శ్రీ ఎమ్.సత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

సరళమైన అవసరాలకు పరపతి సౌకర్యం

రాష్ట్ర సెంట్రల్ భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుని వివరణ

శ్రీకాకుళం, జూలై 18: వ్యవసాయానికి యిచ్చిన బుణాలు దుర్వినియోగం పరచడానికి వస్తే చెప్పాలని ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమి తనఖాబ్యాంకు అధ్యక్షులు శాసన సభ్యులు శ్రీ జి. వి.చంద్రశేఖరరెడ్డి కోరారు. సవ్యమైన అవసరాలకు ఎంత మొత్తాన్నయినా బుణంగా యివ్వగలమన్నారు. భూమితనఖా బ్యాంకులు బుణాలు యిచ్చే పద్ధతి సరళంగా ఉండాలన్నారు. బకాయివసూలు నూటికినూరు పాళ్ళు జరుగాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమి తనఖా బ్యాంకు ఉపాధ్యక్షులు శ్రీ కె. జగన్మోహనరెడ్డి డైరెక్టర్లు శ్రీ ఎం. సీతారామదాసు, శ్రీ పి. రాజశేఖరం ఎం. ఎస్. ఎ., మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అబిద్‌హుస్సేయిన్‌రజ్వి, వ్యవసాయ పరిశ్రమల సంస్థ మేనేజింగ్ డైరెక్టరులు యిక్కడ జరిగిన ప్రాథమిక భూమి తనఖా బ్యాంకు అధ్యక్షుల అభివృద్ధి అధికారుల సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ జి. వి. చంద్రశేఖరరెడ్డి కూడా ఆ సమావేశాలకు హాజరయినారు. బుణాలు 99 శాతం మేరకు వసూలు చేసి ప్రథమస్థానం వహించవలసిందిగా శ్రీ అబిద్‌హుస్సేన్ కోరారు.

వ్యవసాయ పరిశ్రమల సంస్థవారు సకాలంలో రైతులకు అన్ని అవసరాలను తీర్చగలరని మేనేజింగ్ డైరెక్టరు చెప్పారు.

శ్రీయుతులు పి. యజ్ఞేశ్వరశాస్త్రి, ఎం. సీతారామదాసు, జగన్మోహనరెడ్డి, రాజశేఖరంలు ప్రసంగించారు. భూమి తనఖా బ్యాంకులు పనిచేస్తున్న తీరులో లోపాలను ఎలా చక్కదిద్దవలసింది సూచించారు.

కీర్తిచంద్రదేవ్, డి. యోగయ్యలు కూడా ప్రసంగించారు.

శ్రీ జె.వి.సుబ్బారావు, శ్రీ జి. కృష్ణమూర్తి రాజులు ప్రసంగించారు. జిల్లాపరిషత్ పంచాయితీచేంబర్ అధ్యక్షులుగా శ్రీ కీర్తిచంద్రదేవ్ ఎన్నికయినారు. (స్వ.వి.)

ఖమ్మం జిల్లాలో హరిజనులకు మంచి నీటి బావులు

మంత్రి పెరు వాళ్ళు వాగ్దానం

ఖమ్మం, జులై 18. ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ దాసరి పెరుమాళ్లు 80 గ్రామాలలోని 99 హరిజన వాడలను సందర్శించారు. తమ ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు బాలలకు విద్య నేర్పించవలసిందిగా హరిజనులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సాంఘిక సంక్షేమ పథకాలను మంత్రి వివరించారు. ఖమ్మం జిల్లాలోని హరిజనవాడలో మంచినీటి బావులకోసం ఈ సంవత్సరం అదనపు నిధులు కేటాయిస్తామని మంత్రి వాగ్దానం చేశారు. పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. భువన సుందరరెడ్డి శాసనసభ్యుడు శ్రీ కళా శాంతయ్య జిల్లా కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కె. అనంతరెడ్డి ఆర్. డి. ఒ. శ్రీ జి. వెంకటరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీ ముజతబఖాన్, సాంఘిక సంక్షేమ డైరెక్టరు పి. ఎ. శ్రీ కె. రాజారావు జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీ వి. ఎన్. సుబ్రహ్మణ్యంలు మంత్రి వెంట వారంరోజులు పర్యటనలో ఉన్నారు.

కడప జిల్లాలో లైసెన్సులేని తుపాకులు

ఒక వ్యక్తి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 18: గత గురువారం కడపజిల్లా వేంపల్లి సరిహద్దులలో పాలసంద్రపల్లి గ్రామంవద్ద వీరుంరెడ్డి అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి ఒక లైసెన్సు లేని పిస్తోలును స్వాధీనపర్చుకున్నారని నిన్న ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి చేసిన సమాచారం వలన తెలుస్తోంది.

అయుధ చట్టం క్రింద పోలీసులు వేంపల్లి పోలీసు స్టేషనులో ఒక కేసు నమోదు చేశారు.

ప్రజా ఉద్యమాల అవశ్యకత

కిరాడలో శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వివరణ

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జులై 18: శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘప్రధాన కార్యదర్శి తూరు గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, కాంగ్రెసు పార్టీ బలం పెంచడానికి మంత్రుల పర్యటన ఫలితాలను సమీక్షించి కాంగ్రెసు కార్యకర్తలు ఎప్పటికప్పుడు తీర్మానాలు చేసి వారి భావాలు పెద్దలకు వ్యక్తం చెయ్యాలన్నారు. జిల్లాలు స్వయంపోషకంగా ఉండే విషయం చర్చించడానికి అనధికార సంఘాన్ని నియమించగలమన్నారు. కాంగ్రెసు వాదులు ప్రభుత్వ కార్యకలాపాలలో ఏవైనా అక్రమాలు జరిగితే వాటిని సవరించడానికి ప్రతిపత్తిగా ఉద్యమాలు నిర్మించి ఆందోళన చెయ్యాలని కాంగ్రెసువాదులు ప్రతిఘటించే శక్తి కోల్పోయినపుడు పార్టీ మనుగడకిబ్బంది కలుగవచ్చునని అన్నారు. బహిరంగ సభ కనీసం రెండు మాసాల కొకసారైనా జరిపి ప్రజల ముందు దేశ సమస్యలను విశదీకరించి చెప్పాలని అన్నారు.

సభకు శ్రీ పుండువల్లి సత్యనారాయణ మూర్తి ఎం. ఎల్. సి., జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు అధ్యక్షత వహించారు. శ్రీ శ్రీరామ మూర్తితో తాడేపల్లిగూడెం యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బండారు వెంకట్రావు పర్యటిస్తున్నారు.

సర్వశ్రీ పాలాటి అప్పారావు, పోతాబత్తుల వెంకట్రావు, అయ్యగారి సుబ్బారావు, నూకల రాధ, పిల్లి అప్పారావు, జి. సదాశివరావు, కాటూరి సుబ్బారావు, ధనరాశి రంగారావు, నలాది పార్థసారథి, రాయ పూడి రామకృష్ణారావు ప్రసంగించారు. కాంగ్రెసు కార్యకర్తలకు సరైన ఆదేశాలు రావటం లేదనీ, డబ్బు ఆధారంగా చేసుకుని ఎన్నికలలో అభ్యర్థుల నిర్ణయం చెయ్యరాదనీ, సామాన్య మానవుల కనీస అవసరాలు గత 24 ఏండ్ల కాంగ్రెసు పరిపాలనలోనూ తీరలేదనీ, చేసిన చట్టాలు కూడా ఆచరణలో భిన్నంగా నడిపిస్తున్నారనీ అన్నారు. గత ఎన్నికలలో చేసిన వాగ్దానాలు అమలుపరచలేనపుడు పార్టీ మీద విశ్వాసం పోతుందనీ, కాంగ్రెసునాయకుల దృక్పథంలో మారు కనబడుట లేదనీ సన్నకారు రైతులకు బ్యాంకుల జాతీయంవల్ల ఉపకారం జరగలేదనీ అన్నారు.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 18: శ్రీ ఎం. వి. భాస్కరరావును, వరంగల్‌లో పోలీస్ సూపరింటెండెంట్‌గా నియమించారు. శ్రీ సి. ఆంజనేయరెడ్డిని, గుంటూర్‌లో పోలీసు సూపరింటెండెంట్‌గా నియమించారు. శ్రీ వి. పెద్దరెడ్డిని అదనపు పోలీస్ సూపరింటెండెంట్‌గా గుంటూరులో నియమించారు.

మద్రాసు నగరంలో ఆస్తిపన్ను విధింపు గరిష్ఠ పరిమితి పెంపు

ప్రభుత్వ పరిశీలన: నెడుంజెళియన్ వెల్లడి

మద్రాసు, జులై 18: మద్రాసునగరంలో ఆస్తిపన్ను విధింపు పరిమితిని పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ఇప్పుడు 7 వేలరూపాయలకు పైబడిన అద్దె విలువపై 25 శాతం పన్ను విధించబడుతున్నది. దీనిని 36 శాతంకు పెంచాలన్న ప్రతిపాదన ఇప్పుడు పరిశీలనలో ఉన్నది.

విద్యా, స్థానిక పరిపాలన శాఖా మంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్ నిన్న రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల కాలంలో ఈ విషయం ప్రకటిస్తూ, పన్ను విధింపు పరిమితి పెంపునకు సవరణ శాసనసభ ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశపెట్టవచ్చునని తెలియజేశారు.

7 వేలకు మించిన అద్దె విలువపై పన్ను రేటును ప్రస్తుతం ఉన్న 25 శాతం నుంచి 30 శాతంకు గత అక్టోబర్ నుంచి పెంచడానికి మద్రాసు కార్పొరేషన్ కమీషనరు ప్రభుత్వ అనుమతి కోరారని, మంత్రి అన్నారు. కొత్తగా ఏర్పాటయిన మధురై కార్పొరేషన్‌లో 36 శాతంవరకు పన్ను విధించడానికి అనుమతించడం జరిగిందని, అదే గరిష్ఠ పరిమితిని మద్రాసునగరానికి అనుసరించవలసిన విషయం పరిశీలనలో ఉన్నదని అయన్లు వివరించారు.

వాయిదా చెల్లింపులపై టాన్సిస్టర్
NATIONAL GEM
(నేషనల్ జెమ్)
బ్యాండ్, ఆల్ వరల్డ్, పోర్టబుల్ టాన్‌సిస్టర్.
ధర రు. 165/- నెలకు రు. 10/—వంతున చెల్లించినచో ప్రతి గ్రామము మరియు పట్టణమునకు సంపవచ్చును.
A. E. CORPORATION (A. V.)
POST BOX No. 2117 DELHI-7.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
టెండరు నోటీసు నెం. 2185/E/71.

చిత్తూరు పాలకేంద్రమునకు చెందిన ఇన్‌టెన్సివ్ మిల్క్ సప్లయి పథకము నడుపుటకు క్రింద తెలుపబడిన ప్రకారము పాలు రవాణాచేయుటకై సీల్డు టెండర్లు కోరడమైనది.

వరుస నెంబరు	మార్గము	ఒక ప్రయాణము నకు దూరము (సుమారుగా)	ప్రయాణముల మొత్తం
1. చిత్తూరు పాల కేంద్రము.	చిత్తూరుటవునునందు పాలు సంపకము చేయుట, ఖాళీ సీసాలు ప్రోగుచేసికొనుట, కుట్టుపట్ల గల కేంద్రముల నుండి పాలు ప్రోగు చేసికొనుట.	65 కి. మీ.	రెండు ట్రిప్పులు
2. చిత్తూరు	తిరుపతియందు పాలు సంపకము చేసి చిత్తూరునకు తిరిగి వచ్చుట	150 కి. మీ.	రెండు ట్రిప్పులు

2. షరతులు మరియు నిబంధనలు లోగల టెండరు డాకుమెంట్లు కావలసినవారు ఈ క్రింది సంతకముదారునినుండి తేదీ 3—8—71 వరకు సెట్టు ఒకటికి రు 5—15 వంతున ఎం. ఒ. గా లేక రోకముగా ఆఫీసు పని దినములలో ఉదయం 10—30 నుండి సాయంత్రం 5 గంటలవరకు చెల్లించి పొందవచ్చును. పోస్టల్ ఆర్డర్లు ఆమోదింపబడవు.

3. టెండరు పారములు యితరులకు మార్చకూడదు. ప్రతి టెండరుతో రు. 1000/— (వెయ్యి రూపాయలు మాత్రం) ట్రెజరీ చలాను జతపర్చి పంపవలెను. ఈసారుకు "రివిన్యూ డిపాజిట్" ఖాతాకు చెల్లించవలెను. ఈ ట్రెజరీచలానాగాక (2) సాల్వెన్సీ సర్టిఫికేట్లు, మరియు (3) ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపర్చి పంపవలెను.

టెండరు డాకుమెంట్లు అమ్ముటకు ఆఖరు తేదీ: 3—8—1971.
టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ: 5—8—1971 మ. 2 గంటల వరకు
టెండర్లు తెరువబడు తేదీ మరియు వేళ: 5—8—1971 మ. 3 గంటలకు.

మే నే జరు.
ఇన్‌టెన్సివ్ మిల్క్ సప్లయి పథకం, చిత్తూరు.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by P. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S. Somasundara Prasad. Phones: Vijayawada 3667 & 5226.